నాలుగు పేజీలు ఐ.జి0-1-0

గోలకొండ పత్రిక

తెలంగాణమునుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

ఫోన్ నెం. 4280

హైద్రాబాద్ 23-6-54 బుధవారం

గోలకొండ పత్రిక
సంవత్సర చందా ఐ.జి. రు. 25-0-0
ఆరుమాసముల చందా „ „ 13-0-0
మూడు మాసముల „ „ „ 6-12-0

మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు

మేనేజరు
గోలకొండ పత్రిక

సాపితము 1925
రిజిష్టరు నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

సంపుటము 7
సంచిక 144

100334
23.6

విషపదార్థానికి గురైన వధూవరులు

సేలం, జూన్ 22

విషం కలిసిన ఆహారంతిని వాంతులకు గురియైన 70 గురు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చుకోబడినారు. వీరు ఒక వివాహ కార్యంలో పాల్గొన్నారని, వధూవరు లిరువురూకూడ ఈ విష పదార్థానికి గురిఅయినారని తెలుస్తున్నది.

కాని ప్రాణాపాయం ఎవరికీ కలుగలేదు.

జాతీయ ఋణానికి వ్యాపార ప్రముఖులచే 10 లక్షలు

ప్రదేశ్ కాంగ్రెసు ఏర్పాటుచేసిన సభలో వాగ్దానాలు

హయిద్రాబాద్, జూన్ 22

నేటిసాయింత్రం గాంధీభవనంవద్ద జరిగిన బహిరంగసభలోజాతీయఋణానికి రు. 10 లక్షలవరకు ఋణంయివ్వాలనే నిర్ణయాన్ని హయిద్రాబాద్, సికింద్రాబాద్ వాణిజ్య ప్రముఖులు గైకొన్నారు.

ఇటీవల భారత ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ ఋణాన్ని విస్తృతం చేసే ఉద్దేశంతో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ ఋణాన్ని జయప్రదము చేయాలని ప్రధానినెహ్రూచేసిన విజ్ఞప్తి ననుసరించి యిలాంటి సమావేశాలు రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేయబడుతవి.

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు అధ్యక్షతవహించిన ఈ సమావేశానికి నేడే కాశ్మీర్ నుండి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు, హోంమంత్రి దిగంబరరావు బిందూ, ఆర్థిక మంత్రి పండిట్ వినాయక రావువిద్యాలంకార్ ప్లానింగ్ మంత్రి డా॥ మురి వెంకట్ [illegible] కాసుర్ మరియు హయిద్రాబాద్ ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు అధ్యక్ష కార్యదర్శులు తదితర ప్రముఖులు హాజరైనారు.

శ్రీ రంగారెడ్డిగారు మాం దు గా ప్రసంగిస్తూ జాతీయ ఋణం గురించి వివరించారు. పంచవర్ష ప్రణాళికలోని ప్రణాళికలు, ప్రాజక్టుల ఖర్చుకై ఉద్దేశించబడిన ఈఋణానికి తోడ్పడవలసిందిగా వ్యాపారవర్గానికి ముఖ్యంగా విజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు మాట్లాడుచూ దేశానికి సేవచేయడానికి ఈ జాతీయ ఋణం వ్యాపారవర్గానికి యితరులకు ఒకఅవకాశాన్ని కల్పించిందన్నారు. దేశాభ్యున్నతికి తాము తమ స్వంత ధనాన్ని వినియోగించగలమని దేశీయులు నిరూపించవలసిన పరీక్షా సమయంయిది. తాము చేయగలిగినంతగా ఈ ఋణానికి తోడ్పడాలని ఆయన వాణిజ్య ప్రముఖులకు విజ్ఞప్తి చేశారు.

సమావేశంలోనున్న కొందరు వ్యాపారులు వెంటనే రు. 10లక్షలరు2 వేలు జాతీయ ఋణసర్టిఫికెట్లు తీసుకోడానికి సిద్ధపడ్డారు. తమతోడి వ్యాపారులకు ఈ విషయమై నచ్చజెప్పగలమని కూడ వారు హామీయిచ్చారు.

వాగ్దానాలలో కొన్ని యిలా: మెసర్స్ రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్ రు. 1 లక్ష, సేట్ బంకట్‌లాల్ బద్రుకా రు. 50,000, సేఠ్ లక్ష్మీచంద్ చల్లని రు. 50,000, శ్రీ నారాయణదాస్ డాగ రు.50,000సేట్ పన్నాలాల్ లాహోటి రు. 50,000తో కర్సికపాడియా రు. 30,000, నిజాం చక్కెర ఫ్యాక్టరీ రు. 50 వేలు మంత్రి న వాబ్ మెహిదీ నవాజ్ జంగ్ రు. 2 వేలు.

నేడు వాగ్దానం చేయబడిన రు. 10,32,000లతోబాటు మొత్తం హయిద్రాబాద్ జాతీయ ఋణానికి యింతవరకు రు. 19,32,000 చేకూర్చడమైనది. అనగా యింతకుముందు 9లక్షలు సేకరించబడింది.

జూన్ చివ్రింపులలో 50 శాతి ఈ ఋణానికి యివ్వబడాలని ఒకసభ్యుడు ఈ సమావేశం సూచించాడు.

ఆర్థికమంత్రి పండిట్ వినాయక రావు విద్యాలంకార్ ప్రసంగిస్తూ జాతీయ ఋణ సేకరణ విషయమై రాష్ట్రప్రభుత్వం కొన్ని సూచనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించినదని, వాటి జవాబుకై తాము ఎదురుచూస్తున్నామని అన్నారు.

పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లప్ప కౌలూరు జాతీయ ఋణసేకరణలో శ్రద్ధచూపుతున్న వాణిజ్యప్రముఖులను అభినందించారు.

కల్లు దొంగరవాణా దారుల సాహసం

ఆబ్కారీ ఉద్యోగులను ఎదుర్కొని గాయపరిచిన వైనం

హైద్రాబాద్, జూన్ 22

మెట్టుగూడ రైల్వే బ్రిడ్జివద్ద నిన్న ఆబ్కారీశాఖ తనిఖీ ఉద్యోగులు ఒకఆ అక్రమకల్లు రవాణాజట్టును పట్టుకొనగా వారు ఎదురు తిరిగి పోరాటం జరిపారు. ఆబ్కారీ ఉద్యోగులకారు ఒకటి రాళ్ళతో ధ్వంసం చేయబడింది. ఈ పోరాట సమయంలో ఆ జట్టులోని ముగ్గురు పారిపోయారు.

ఈ జట్టు వంగపల్లి, బీబీనగర్ మున్నగు ప్రదేశాలనుండి కల్లుసేకరించి రైలుద్వారా మెట్టుగూడ రైల్వే బ్రిడ్జి వద్దకు చేరవేయడానికాను జట్టులో ఒకడు గొలుసులాగి బండిఆపు చేయగా మిగిలినవారు వీటిని క్రిందకువేస్తూ ఈ విధంగా దొంగవ్యాపారం సాగిస్తూ వచ్చారు. ఈ సమాచారం చేరగనే సర్కిల్ ఇన్సుపెక్టర్ శ్రీ వి. యాదగిరిరావు నాయకత్వంలో ఆబ్కారీశాఖ తనిఖీ ఉద్యోగులు మెట్టుగూడ రైల్వే బ్రిడ్జివద్దకువెళ్ళి విజయవాడను ండి వస్తున్న రైలునుండి కల్లునుదించుతున్న నలుగురిని పట్టుకొన్నారు. కానికొందరు ప్రజల సహకారంతో వారు ఎదురు తిరిగి కల్లుకుండలను బద్దలుకొట్టి అధికారులను గాయపరిచి అరెస్టయినవారు నలుగురిలో ముగ్గురిని విడిపించారు.

ఈ విషయమై దర్యాప్తు జరుగుచున్నది.

నిజాం కుటుంబ ట్రస్టులు

ప్రెసిడెంటు కార్యదర్శి శ్రీ శివలాల్ రాజీనామా

హయిద్రాబాద్, జూన్ 22

ప్రస్తుతం సెలవులోనున్న ప్రెసిడెంట్ డా॥ రాజేంద్రప్రసాద్ కార్యదర్శి శ్రీ శివలాల్ ఐ.సి.యస్. నిజాం కుటుంబ ట్రస్టులనుండి రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది.

భారతప్రభుత్వఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శిశ్రీ ఎం.వి. రంగాచారి యీకనుండి ఈట్రస్టులలో పనిచేస్తారు.

నిజాం కుటుంబాలట్రస్టీల సమావేశము నిన్నజరిగినప్పుడు శ్రీ శివలాల్ శ్రీ రంగాచారికి చార్జియిచారు. శ్రీ సుల్తాన్ అహ్మద్ కూడ హాజరైనారు.

తనపై ఆధారపడిఉన్నవారి ఉపయోగార్థం భారతప్రభుత్వంలో అప్పులు, ఫిరావతులద్వారా నిజాంనవాబు అనేక కుటుంబట్రస్టులను నెలకొల్పడం పాఠకులకు విదితమే.

నగర పోలీస్ కమిషనర్

హయిద్రాబాదు, జూన్ 22

సిటీపోలీసు కమిషనర్ శ్రీ బి. యల్. ఖేడ్కారుగారు జూన్ 19న హయిద్రాబాదు మరియు సికింద్రాబాద్ సెషన్సుజడ్జి శ్రీ బల్వంతరావు ఘాటేగారిని, హయిద్రాబాదు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. హనుమంతరావుగారిని సుహృద్భావ పూర్వకముగా సందర్శించారు. ఎ. ఎన్. ఎస్.

పరిషత్తు పరీక్షలలో మహిళలు పాల్గొనాలి

చుండి జగన్నాథంగారి వివరణ

ముస్తాబాద్, జూన్ 22

"మానసిక క్షేత్రం తెరువబడాలి. ఆ ఆశయసాధనకు ఆంధ్ర సారస్వత పరిషత్తులాంటి సంస్థనుండి అధికలాభాన్ని పొందండి" అని ప్రజాసోషలిస్టు నాయకుడు, రాష్ట్ర భూదాన యజ్ఞ సమితి సభ్యుడు, పరిషత్తుకార్యవర్గసభ్యుడు అయిన శ్రీ చుండి జగన్నాథం జూన్ 20 వ తేదీన ఆంధ్ర సారస్వతపరిషత్తు స్థానికశాఖఏర్పాటు చేసిన సమావేశంలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

జూన్ 19, 20 తేదీలలో యిక్కడ జరిగిన పరిషత్ పరీక్షల పర్యవేక్షకుడు శ్రీ గోపాలరావు పరిషత్తు కార్యక్రమాన్ని కార్యకర్తలకు వివరించాడు.

తాలూకా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ.వి.రాజారెడ్డి మాట్లాడుచు వయోజనులు పరిషత్తునుండిఉపయోగాన్ని పొందాలన్నారు. పరిషత్తు కృషిలో ప్రజలు ఎక్కువశ్రద్ధతీసుకొనాలని ఆయనన్నారు.

స్థానిక పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీ రామచంద్రయ్య మాట్లాడుచు ప్రజలనుండి ఇకముందు పరిషత్తుకు మరింత ప్రోత్సాహం లభించగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చుండి జగన్నాథంగారు తన ప్రసంగంలో పరిషత్తు పరీక్షలలో స్త్రీలు యెక్కువగా పాల్గొనేటట్లుచేయాలని అన్నారు. తరువాత తరంవారిని (పిల్లలను) భావిపౌరులుగా రూపొందించే బాధ్యత గలవారు తమ మాతృభాషలోను, దేశ, ప్రపంచవ్యవహారాలలోను తగినజ్ఞానం కలిగిఉండాలి. ప్రతికుటుంబములోను పరిషత్తు ఉన్నతపరీక్షలో కృతార్థులయిన ఒక స్త్రీ అయినా ఉండాలని ఆయన ఉద్బోధించారు.

(ఎ.ఎన్.ఎస్)

నాగపూరులో కుంభవృష్టి

విమానాల ప్రయాణంలో మార్పులు

హైద్రాబాద్, జూన్ 22

నాగపూరులో అధిక వర్షాల కారణంగా ఢిల్లీ, మద్రాసు మరియు కలకత్తా, బొంబాయి రాత్రి మెయిల్ సర్వీసు విమానాలు రెండు వేగంపేటకు మార్చబడినవి. మామూలుగా ఈ విమానాలు నాగపూరులోఆగివాటి గ్రమ్యస్థానాలకు చేరుతవి.

ఈ విమానాలు నేటి ఉదయంవాటి గ్రమ్యస్థానాలకు బయలుదేరినవి. వాతావరణం సరిగా లేనందున బొంబాయి, హయిద్రాబాద్, బెంగుళూరు సర్వీసు విమానం నేడు గంట ఆలస్యంగా బయలుదేరింది.

గోవా ప్రజల స్వాతంత్ర్యపోరాటం

8వ వార్షికోత్సవ సందర్భంలో 15 గురి అరెస్టు

బొంబాయి, జూన్ 22

పోలీసు బందోబస్తు చాల ఎక్కువగాఉన్నా గోవా ప్రజలు భారత జాతీయ పతాకాలను ఎగరవేసి ముఖ్యమైన భవనాలపై 'గోవా విడిచి వెళ్ళండి' అనే నినాదాలుగల పోస్టరు అంటించి స్వాతంత్రోద్యమ 8వ వార్షికోత్సవాన్ని [illegible] పోలీసులకు [illegible] డికిచేరిన వార్తలద్వారా తెలుస్తున్నది. గోవా పోలీసులు పణజీ, మపూశా, మార్గుపి, పొండా మున్నగు ముఖ్య పట్టణాలలో జాతీయ పతాకాలు, పోస్టర్లు తొలగించివేశారు.

స్వాతంత్రోద్యమ 8వవార్షికోత్సవ సందర్భంలో ఇంతవరకు గోవా వివిధ భాగాలలో 15 గురిని అరెస్టు చేశారు. ఇంకనూ అరెస్టుచేయబడిన మరికొంత మంది విడుదలచేయబడినారు. మపూశాలో రెండు ఇండ్లుసోదాచేయబడినవి.

(యు.పి.ఐ)

అక్రమంగా తుపాకి మందు తయారు

ఇరువురు భార్యలతో సీతయ్య అనేవాని అరెస్టు

హయిద్రాబాద్, జూన్ 22

అక్రమంగా తుపాకి మందును తయారు చేస్తున్న నేరానికి చిక్కడపల్లి పోలీసులు నేడు సీతయ్య అనే వానిని అతని యిద్దరు భార్యలు నర్సమ్మ, గండమ్మలతో బాటు అరెస్టు చేశారు.

చాలా కాలంగా తుపాకిమందును తయారు చేయడంలో నిమగ్నమైయున్న సీతయ్యను యితని బృందాన్ని అరెస్టుచేసే అవకాశం కొరకు తన నమాచారం స్వీకరించిన నగర పోలీసు స్పెషల్ బ్రాంచి వేచిఉంది. నేటిఉదయం ఈ స్పెషల్ బ్రాంచి పోలీసులు స్థానిక పోలీసుల సహాయంతో సీతయ్య అతని యిరువురు భార్యలు తుపాకిమందును తయారు చేస్తున్న గుడిసెపై దాడిచేసి సుమారు 30 పౌనుల తుపాకి మందును స్వాధీనపరచుకొన్నారు.

పెన్షనుకమ్యూటేషన్

హయిద్రాబాద్, జూన్ 22

పెన్షనల కమ్యూటేషన్ కొరకు చేరిన దరఖాస్తులను ఫయినాన్సుకార్యాలయముచేత 'జారీచేయబడిన 1496 ఆర్.యి.యస్ నెంబరుగల 1958 నం. [illegible] పరికారం 1954-55 సంవత్సరపు నేటా యింపునుబట్టి మంజూరుచేయబడినవి. మంజూరీవిషయం వ్యక్తిగతంగా దరఖాస్తు దార్లందరికీతెలియచేయబడింది మిగతా దరఖాస్తుదారుల వైద్య పరీక్ష జరిగింది. కాని ఇంకావారిదరఖాస్తులు మంజూరుచేయబడలేదు. డబ్బు లేకపోవటమే ఈసంవత్సరం మంజూరు చేయజాలకపోవటానికికారణం. ఇటువంటి దరఖాస్తులు వచ్చే సంవత్సరము ఆలోచనకు తీసుకొనబడగలవు. ఒకవేళ నేటాయింపు రెయే మాత్రం మిగులు కనిపించినప్పటికీ యీ దరఖాస్తులు విచారించబడగలవు.

ఈసంవత్సరం వైద్యపరీక్ష చేయబడిన దరఖాస్తుదారుల విషయమై చెప్పవలసినదేమిటంటే వారు వచ్చే సంవత్సరము కూడా వైద్యపరీక్షచేయబడుతారు. అయితే వచ్చేసంవత్సరం వారు వైద్యపరీక్షకుగాను దుసుము ఏమాత్రం చెల్లించనక్కరలేదు: పెండింగులో ఉన్న దరఖాస్తులన్నీ ఫయినాన్సు కార్యాలయం జారీచేసిన రసీదుల క్రమ సంఖ్యప్రకారం విచారణకు తీసుకొనబడగలవు. పెండింగులోఉన్న దరఖాస్తులు పూర్తి అయ్యేవరకు క్రొత్త దరఖాస్తులు విచారింపబడవు.

నేరస్థుల పట్టడానికి క్రొత్త పద్ధతి

సికింద్రాబాద్‌లో ప్రత్యేక పోలీసుల నియామకం

సికింద్రాబాద్, జూన్ 13

అవసరంలోనున్న ప్రజల యిబ్బందుల్ని తీర్చడానికి సికింద్రాబాద్ నగర పోలీసు ఒక నూతన ప్రణాళికను అమలు జరిపింది.

ప్రత్యేక యూనిఫార్మ్‌గల పోలీసులు సిల్లగుట్ట మార్కెట్, చిత్రాదర్శా, కె. ఇ. ఎం. ఆసుపత్రి ఓల్డు జైలులవద్ద నిలబడుతారు. వీరు 24 గంటలూ తమ స్థానాలలో ఉంటారు. ఏమైనా ఫిర్యాదు చేయవలసినవారు ఈ అవకాశాన్ని వినియోగించుకొనవచ్చును. ప్రజలు తమ ఫిర్యాదులను డిపాజిట్ చేయడానికి వీలుగా త్వరలో ఫిర్యాదుపెట్టెలు ఆ ప్రదేశాలలో అమర్చబడుతాయి.

దొంగలు, నేరస్థులను పట్టడంలో ఈ విధానం చాల తోడ్పడగలదనే తలంచబడుతున్నది.

పుదుచ్చేరిలో ఇండియా నిక్కాకు కటకట

ఫ్రెంచి ఇండియాప్రజల యిబ్బందులు

పుదుచ్చేరి, జూన్ 22

ఇండియా నిక్కాకొరత యిక్కడి ప్రజలచే తీవ్రంగా ఎదుర్కొనబడుతున్నది. ఫ్రెంచి బ్యాంక్‌నోట్లను మార్చడం కష్టంగాఉంది. ఇండియన్ పోస్టు ఆఫీసులలోకూడ ఫ్రెంచి నిక్కాను తీసుకోడానికి పరిమితిఉంది. ఫ్రెంచి బ్యాంక్‌కరెన్సీతో మనిఆర్డర్లు పంపించే గరిష్ట పరిమితి రు. 20 మాత్రమే. పుదుచ్చేరి నిత్యావసరాలైన ఆహార గింజలు కలప వర్తమానపత్రికలు మున్నగునవి ఇండియా యూనియన్‌నుండి నరఫరాచేయబడుతూ వాటికై పైకము ఇండియా నిక్కాలో వాటినిసరఫరా చేసిన వారికి అందజేయడమౌతున్నది.

ఇండియా కరెన్సీ కొరత తీవ్రంగా ఉన్నందున పుదుచ్చేరిలోని ఇండియా యూనియన్ పోస్టుఆఫీసుల మనిఆర్డరు కౌంటర్లవద్ద క్యూ ఉంటున్నది. ప్రజలకు ఈయిబ్బందుల్ని తొలగించడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వము ఇండియా ప్రభుత్వంతో ఒడంబడిక చేసుకోవాలని కోరబడుతున్నది.

ఇదిగాక పుదుచ్చేరిలోకనసనాయిలు కొరతఉంది. పుదుచ్చేరికి సరఫరా ఈ సంవత్సర ప్రారంభంలో నిలిచిపోయినందున ఎలక్ట్రిక్ సరఫరా యిప్పటికీ లేదు.

పుదుచ్చేరిలోని పెట్రోలు బిల్సులో కార్మికునికి రు. 1-12-0 కరువు భత్యాన్ని ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం ప్రకటించేటంతగా జీవన వ్యయం పెరిగిపోయింది. (యు-పి-ఐ)

చైనాపటిష్ఠ, పరిపాలనా సంస్కరణ

జపాను ప్రభుత్వ వర్గాలు ప్రాముఖ్యత యిస్తున్న వైనం

టోక్యో, జూన్ 22

కమ్యూనిస్టు చైనాలో యిటీవల జరిగిన పరిపాలనా సంస్కరణ, అంతర్జాతీయ స్థాయిలో చైనా పటిష్ట పెరగడానికి జపాను ప్రభుత్వ వర్గాలు చాల ప్రాముఖ్యం యిస్తున్నట్లు నేడిక్కడ వెల్లడి అయినది.

గత శనివారం దిన్నరాష్ట్రీయ ప్రభుత్వాలను రద్దుచేసి, ప్రభుత్వ ప్రాంతీయ స్థాయిని తొలగించడంలో మూలో పరిపాలనలో బలమైన కేంద్రంకొరకు చైనా పురోగమనాన్ని సూచిస్తున్నది. అది ఇంతవరకు కొరవడి ఉండేది. ప్రస్తుతం చైనా జనాభా 60 కోట్ల 10 లక్షలని లెక్కించి ప్రకటించడం మిలటరీ బడ్జెటు మొత్తం బడ్జెటులో 21 శాతి ఉండటం కూడ జపాను ప్రభుత్వ ప్రకటనకు కారణమయినది. (యు. పి. ఐ.)

కాందిశీక స్త్రీలకు కఠిన శిక్ష

టికెట్లులేని రైలు ప్రయాణానికి

కలకత్తా, జూన్ 22

ఒరిస్సాలోని చార్భతియా కేంద్రంనుండి వస్తున్న సుమారు 366 మంది తూర్పుబెంగాల్ కాందిశీక స్త్రీలు హౌరా రైల్వే స్టేషన్‌లో టికెట్ ఉద్యమం టికెట్లులేని ప్రయాణం వలన అరెస్టు చేయబడ్డారు. తరువాతవారు హౌరా మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచబడి రు. 10 జరిమానా రు. 1-15 0 రైలు ఛార్జి విధింపబడిరి. కాని వారు అది చెల్లించ నిరాకరించి ఒక నెల కఠిన శిక్షకు గురిఅయినారు.

హైడ్రోజను బాంబు ప్రయోగాలు

జపాన్ వ్యతిరేకించినా కొనసాగుతాయని అమెరికా తెలిపింది

టోక్యో, జూన్ 22

హయిడ్రోజన్ బాంబు అంతర్జాతీయ కంట్రోల్ విషయం సక్రమంగా రూపొందించబడే వరకూ జపాన్ వ్యతిరేకతతో నిరసన లేకుండా హయిడ్రోజన్‌బాంబు ప్రయోగాలు కొనసాగించబడుతవని అమెరికా అధికారులు జపానీయులకు తెలియ జేశారు.

చికిని బాంబు ప్రయోగాలకు తీవ్ర నిరసన తెలుపుతూ శింతోయిస్టు మత ప్రవక్తలనంస్థ అమెరికా ప్రభుత్వానికి వ్రాసినలేఖకు అమెరికా ప్రభుత్వం నుండి వచ్చినజవాబు అమెరికా రాయబారి కార్యాలయంద్వారా నేడు చేరింది.

ఫ్రెంచిండియా పరిస్థితి

మద్రాసు ముఖ్యమంత్రితో ఇండియన్ కాన్సుల్ చర్చలు

మద్రాసు, జూన్ 22

పుదుచ్చేరిలోని ఇండియన్ కాన్సుల్ శ్రీ శివలాల్ సింగ్ నేడు మద్రాసుముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్‌తో ఫ్రెంచిఇండియా స్థావరాలలోని తీవ్రపరిస్థితిని వివరించారు.

ఫ్రెంచిస్థావరాలు పుదుచ్చేరి, కారైకాల్ సరిహద్దు జిల్లాలైన దక్షిణ ఆర్కాటు తంజావూరుజిల్లాల కలక్టర్లు, పోలీసుఇన్సుపెక్టర్ జనరల్‌కూడ ఉన్నారు.

వీరు ఫ్రెంచిండియా స్థావరాలలో గల పరిస్థితినిచర్చించి సరిహద్దుప్రాంతములో ఏమైనా అశాంతకరమయిన పరిస్థితి ఏర్పడితే తీసుకోగలచర్యల్ని ఆలోచించారని తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

భూమి కమీషన్

ఆదిలాబాద్, గుల్బర్గా, మెదక్ జిల్లాల పర్యటన సంపూర్తి

హయిద్రాబాదు, జూన్ 22

హయిద్రాబాదు భూమి కమీషన్ సభ్యులు ఆదిలాబాద్, గుల్బర్గా, మెదక్ జిల్లాల పర్యటనఅనంతరం నిన్న హయిద్రాబాదుకు తిరిగివచ్చారు.

కమీషన్‌అధ్యక్షుడు శ్రీఉదుముల నర్సింగరావు శ్రీపత్ రావు నివానకర్ కె. వి. నారాయణరెడ్డి గారలతో గుల్బర్గా, మెదక్ జిల్లాలో పర్యటించగా దావర్ హుస్సేన్ జి. రాజారాం గారలు ఆదిలాబాద్‌జిల్లాలో విస్తృత పర్యటనజరిపారు.

ఈ కమీషన్‌సభ్యులు తిరిగి రేపు బయలుదేరి మహబూబ్‌నగర్ కరీంనగర్, రాయిచూరుజిల్లాల పర్యటనకు వెళ్ళుతారు. ఈ సెలాఖరులోగా పర్యటన పూర్తిచేయాలని వారు అనుకొంటున్నారు.

హయిద్రాబాదుజిల్లా మినహా ఈ కమీషన్ రాష్ట్రంలోని అన్నిజిల్లాలలో పర్యటించింది. హయిద్రాబాదుజిల్లాలో జూలై 1 వ వారంలో పర్యటిస్తుంది.

మీకు తెలియునా

న్యూఢిల్లీ, జూన్ 22

భారత దేశంలోని బట్టలమిల్లుల పరిశ్రమలోని మొత్తం కార్మికులలో మూడింట రెండువ తులమంది బొంబాయి రాష్ట్రంలోనే వున్నారు. భారతదేశం మొత్తంమీదబట్టలమిల్లులలో జనవరిలో ప్రతిరోజూ పనిచేస్తున్న కార్మికుల సగటునంఖ్య 774,449.

పాట్నా సమీపంలోని మోకామీ వద్ద నిర్మించబడనున్న గంగావంతెన పునాదులు ప్రపంచంలోని అన్నివంతెనల పునాదులకంటే లోతుగా వుంటుంది.

ఇండియాలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న స్త్రీ కార్మికులలోనూటికి 50 నుంచి 80 వంతులవరకూ వివాహితులు. వితంతువులు నూటికి 20 నుంచి 50 వరకూ వుంటారు.

కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం ప్రారంభమైనప్పటినుంచీ మొదటి 15 నెలలలోని ప్రజలు తమంతతామై చేసిన సహాయం 1,95,00,000 కోట్ల రూపాయలు ఆ మొత్తం ప్రభుత్వ వ్యయంలో నూటికి 58 వంతులు.

1953 వ సంవత్సరంలో ఇండియాలో 6700 వాగన్లు 800 రైలు పెట్టెలు, 73 ఇంజన్లు ఇండియాలో ఉత్పత్తి చేయబడ్డాయి. అదే సంవత్సరంలో 1330 వాగన్లు, 220 ప్రయాణీకుల పెట్టెలు, 112 ఇంజన్లు [illegible]

గృహాలలో ఉపయోగించబడే మీటర్లు 1953 లో 82,000 యూనిట్ల వరకు ఉత్పత్తి చేయబడ్డాయి. గతసంవత్సరంలో 34,360యూనిట్లుమాత్రమే ఉత్పత్తి చేయబడ్డాయి.

తాజ్‌గ్లాస్ కార్మికదినం

బి. ఎన్. టి. యు. సి. ఆదేశం

హైద్రాబాద్, జూన్ 21

ఐ. ఎన్. టి. యు. సి. హైద్రాబాద్ శాఖ తనఅనుబంధ కార్మికసంస్థలన్నింటిని తాజ్‌గ్లాస్‌వర్కర్లదినమును జరుపవలసిన ఆదేశించినది. ప్రభుత్వపు దృష్టి ఈ ఫ్యాక్టరీ కార్మికుల పరిస్థితి మేనేజిమెంటు వైఖరిపై పడుటకు ప్రభుత్వంజోక్యంకల్పించుకొనుటకై ఈ చర్య తీసుకొనవలసినదిగా నిర్ణయింపబడినది.

నిన్నటిదినం తాజ్‌గ్లాస్ కార్మికుల దినము జరుపవలసినదిగా ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గం తీర్మానించినది.

ఎ. ఎన్. ఎస్.)

అంగారా, హమారా ఎక్దాం పత్రికలు

చెరి రు. 5 వేల ధరావతుకు తాకీదు

సికింద్రాబాద్, జూన్ 22

డిస్ట్రిక్టు సెషన్సుజడ్జి శ్రీ బల్వంతరావు ఘాటేగారు నిన్న "అంగారా" పత్రికా సంపాదకులు శ్రీ ముర్తుజా ముజ్‌తేబాదీ మరియు "హమారా ఎక్దామ్" పత్రికా సంపాదకులు శ్రీ షైఖుల్లాబుద్దీన్‌గార్లనుంచోఢించిన్సిస్ అక్టు ప్రకారము (నిషిద్ధ సమాచారము) చెరు రు. 5,000 లు ధరావతు కట్టవలసినదని జారీ సమ్మతిప్రకారము తీర్పు వినిపించారు.

"తాజియూనా" పత్రికా సంపాదకులు శ్రీయుతులు సాదత్ దేహోన్ రజ్వీయొక్క కేసులో 16-7-53 తేదీ పేపరులో "దమనీతి ఆనే పడవ మునుగక తప్పదు" అనేశీర్షిక గల వ్యాసము విషయమున జడ్జిగారు జారీలతో ఏకీభవించక విచారణ నిమిత్తం హైకోర్టుకు పంపారు. (ఎ. ఎన్. ఎస్)

గౌతమాలతో 'విమోచన' సైన్యంచేప్రభుత్వస్థాపన

తమ ప్రతినిధులనే గుర్తించాలని 'యూనో'కు అభ్యర్థన

సాన్‌సల్వాడర్, జూన్ 22

కర్నల్ కాస్టిలో ఆర్మాస్ నాయకత్వం క్రిందనున్న కమ్యూనిస్టు వ్యతిరేక సేనలు గ్వాటిమాలలో స్వాధీనం చేసుకొన్న నగరంలో ప్రభుత్వాన్ని స్థాపించాయి.

ఈ సైన్యం యిప్పటికి చేశంలో చాల నగరాలను అధిగమించి గ్వాటిమాల రాజధానిని చేరినవని ప్రతిఘటన ఎక్కువలేదని 'రేడియో లిబరేషన్' ప్రకటించింది.

మిత్రరాజ్య సమితి జాయింట్ ఆర్జెంటీ వామపక్ష ప్రభుత్వ ప్రాతినిధ్యానికి తగదని అందు గ్వాటిమాల న్యాయమైన ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించే ప్రతినిధివర్గం త్వరలో నామినేట్ చేయబడుతుందని ప్రకటించబడింది.

విమోచన సైన్యాల విమానంరాత్రి గులాన్‌వద్దగల రైలును ధ్వంసం చేసినదని ఒక బ్రిడ్జినికూడ నాశనంచేసిందని రేడియోపేర్కొన్నది. అనేకప్రాంతాలలో ఈవిమానాలు ప్రభుత్వ సైన్యాన్ని అయుధాలతో ఎదుర్కొంటున్నది.

హండూరాస్‌లోనేగాక చేశమంతటా తమను బలపరిచే వారున్నారని గ్వాటిమాల నూతన ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

బ్రిహ్మపుత్రనది వరదలు

దిబ్రుగరులో పల్లపు భాగాలు నీట మునిగినవైనం

దిబ్రుగర్, జూన్ 22

గత ఎనిమిది రోజులుగా కొండలలో పడుతున్న ఎడతెగని వర్షాలఫలితంగా బ్రహ్మపుత్రనది దాని ఉపనదులు వరదలలో నున్నవి.

దిబ్రుగర్ పట్టణంలోని పల్లపు ప్రాంతాలను ఇంకునా,గ్రామ్బజార్, మార్వారిపట్టి, అమలపట్టి, వరదనీటితో నిండినవి. మార్వారి హైస్కూలు జాజ్జి సంస్థలో నీరు మోకాలు వరకు ఉన్నవి. వరదనీరు మరింత హెచ్చితే ఈ ప్రాంతం ధ్వంసం కాగలదనభయపడుతున్నారు.

స్థానిక సివిల్ అసుపత్రి ప్రసూతి వార్డు, నర్సులహాస్టలులోనహా ఇంకా నీటితో ఉన్నవి. జాల్నగర్‌లోకొన్ని రోడ్లు నీట మునిగినవి.

దంగ్రి, సైఖోవఘాట్ లను ధ్వజైలు రాకపోకలు రద్దుచేయబడినవి.

(యు-పి-ఐ)

గోలకొండ పత్రిక

జయ సం॥ జ్యేష్ఠ॥ బ॥ ౭ బుధవారం

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని స్వాధీనం చేసుకొన కేంద్రం నిర్ణయించి ఆనిర్ణయాన్ని అనుసరించి ఉత్పన్న మయ్యే విషయాల పరిశీలించి నివేదిక సమర్పించుటకు ఏర్పరచిన కమిటి అధ్యక్షులు డాక్టర్ జాకీర్‌హుసేన్ ఇటీవల కర్నూలులో చేసిన ప్రసంగాన్నిబట్టి గాలి ఎటు వీచుచున్నదో ఈ కమెటి విశ్వవిద్యాలయాన్ని గూర్చి ఎట్టి నిర్ణయాన్ని తీసికొననున్నదో గ్రహింపవచ్చును. ఉస్మానియా యూనివర్సిటీని కేంద్రం తీసుకొనవలెననే అభిప్రాయాన్నే వీరు బలపరచారు; కేంద్ర నిర్ణయానికి తమ అనుకూల్యాన్ని ప్రదర్శించారు.

ఇది ప్రజాస్వామ్య యుగము. ప్రజాస్వామ్యంలో ప్రజాభీష్టానికి అనుగుణంగా ఏ నిర్ణయమైనా జరుగవలెనే కాని, ప్రజా వాంఛితాలకు విరుద్ధంగా ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని అమలుపరచడం కూడనిది. డాక్టర్ జాకీర్‌హుసేన్ ఉస్మానియాను కేంద్రం తీసుకొన్నా ప్రాంతీయభాషలకు తగు ప్రాధాన్యం ఉండగలదని, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంతవరకూ ఉర్దూ బోధనాభాషగా నడుస్తున్నది కావున దీనిని హిందీ బోధనాభాషకు మార్చడంలో సుళువు ఉండగలదని దక్షిణాదిలో కేంద్ర విశ్వవిద్యాలయం లేదని ఆ కొరత ఇది తీర్చగలదని సుడివినారు. వీరు కేంద్రాభిప్రాయాన్ని బలపరచారంటే వాస్తవముగా ఆశ్చర్య పడవలసిన అవసరము లేదు. ఇంతకు క్రితపు కమిటి అధ్యక్షులగు ఆచార్య నరేంద్ర దేవ్ కేంద్ర నిర్ణయంపైగల ప్రజా వ్యతిరేకతను గ్రహించే తమ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చారు. ఆ తర్వాత వీరిని అధ్యక్షునిగా వేయడం జరిగినది. నిష్పాక్షికంగా వ్యవహరించి ప్రజాభిప్రాయాన్ని కేంద్రానికి నివేదించి పూర్వ నిర్ణయాన్ని పునః పరిశీలించుకొన వలసినదని చెప్పవలసిన వీరు కేంద్ర నిర్ణయానికి వంత పాడటం తగినదికాదు.

ఈ మధ్యనే ఉస్మానియా విశ్వవిద్యాలయపు సెనేటు మరియు ఎకాడమిక్ కౌన్సిల్ సమష్టి సమావేశంలో విశ్వవిద్యాలయ సమస్యను రాష్ట్ర భవిష్యత్తు తేలేవరకు వాయిదా వేయవలసినదిగా కోరబడినది. ఈ సమష్టి సమావేశములో ఆమోదింపబడిన తీర్మానముమాత్రమే కాక రాష్ట్రపు పలు ప్రజాసంస్థలు ఇదే అభిప్రాయాన్ని వెల్లడించినవి. కావున జాకీర్‌హుసేన్ కమిటి ప్రజాభిప్రాయాన్ని గ్రహింపవలసి ఉన్నది. ఈ కమెటి హైద్రాబాదు నగరమందు జులై 3 వ తేదీన తొలి సమావేశాన్ని జరుపగలదు. అప్పుడు ప్రజాభిప్రాయాన్ని దీనిముందు మరింత స్పష్టంగా వ్యక్తం చేయ వలసిన అవసరం కలదు.

అసలు ఈ కమెటి ఏర్పరచబడి ఒక సంవత్సరమైనా ఇంతవరకు దీని సమావేశమంటూ జరుగలేదు. ఇప్పుడు జరుగబోయే తొలి సమావేశంలోనైనా వక్రమైన నిర్ణయాలు చేయక ఈ సమస్యను రాష్ట్ర భవిష్యత్తు తేలేవరకు వాయిదా వేయవలెనని కేంద్రాన్నికోరడం సముచితంకాగలదు. పూర్తి రాష్ట్రపు విద్యాఅవసరములను తీర్చుటకు ఈ ఒక విశ్వవిద్యాలయము యాత్రమే కలదన్న విషయము కేంద్రము ఎరుగనిది కాదు. కేంద్రము దక్షిణాదిన హిందీ వ్యాప్తికై క్రొత్తగా ఒక విశ్వవిద్యాలయాన్ని హైద్రాబాదులో నెలకొల్ప వచ్చును. ఈ విధముగా చేయక, సిద్ధంగా అందుబాటులో ఉన్నదికదా అని దీనిని కైవశం చేసుకొన్న ప్రజా వ్యతిరేకత మరింత అధికమై హిందీ ప్రతికూలత విజృంభించగలదు. ఇప్పటికే దక్షిణాదిన హిందీ పట్ల వ్యతిరేకతకలదు. ఈ వ్యతిరేకతను తొలగించి సుహృద్భావ వాతావరణాన్ని సృష్టించుటకు దక్షిణాదిలో హిందీవ్యాప్తికి కేంద్రం తీసుకొనబోయే చర్య అనుకూలంగా ఉండవలెనే కాని తీవ్ర వ్యాఘాతంగా తయారు కారాదు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వ విద్యా శాఖవారు గమనింపవలెను.

జాకీర్‌హుసేన్ కమెటి రాష్ట్రప్రజల విద్యావసరాలను ప్రజావసరాలను గమనించి కేంద్రానికి పూర్వ నిర్ణయాన్ని మార్చుకొనవలెనని సలహా ఇవ్వవలెను. ఇన్నాళ్ళనుండీ యూనివర్సిటీ సమస్యను వాయిదా వేయడం జరిగినది. దీనిని మరి కొంతకాలం రాష్ట్ర భవిష్యత్తు తేలేవరకు వాయిదా వేసిన ముంచుకొని వచ్చునదికాని, మునిగిపోవునది కాని ఏమిలేదు. కేంద్రమునకు రాష్ట్ర ప్రజాభిప్రాయాన్ని తెల్పు బాధ్యత జాకీర్‌హుసేన్ కమెటిపై కలదు. రాష్ట్రప్రభుత్వము గూడా ఈ విషయమై మిన్నకుండక ప్రజాభిప్రాయాన్ని కేంద్రమునకు నివేదించ గలదని యూనివర్సిటీ సమస్యను రాష్ట్ర భవిష్యత్తు తేలేవరకు వాయిదా వేయించ వలెనని మేము కోరుతున్నాము.

హంగేరీతో ఇండియా వాణిజ్యం

ఒడంబడిక పత్రంపై సంతకాలు

కొత్తఢిల్లీ, జూన్ 22

ఇండియా ప్రభుత్వానికి హంగేరీ ప్రభుత్వ వాణిజ్య ప్రతినిధులకు జరుగుతున్న వాణిజ్య సంప్రతింపులు నేడు పూర్తి అయి, ఒడంబడిక మీద సంతకాలు చేసుకోబడ్డాయి. ఇండియా ప్రభుత్వం తరఫున శ్రీ హెచ్. వి. ఆర్ అయ్యంగార్ (భారత ప్రభుత్వ వాణిజ్య ప్రతినిధివర్గం అధ్యక్షుడు) హంగేరీ ప్రభుత్వ వాణిజ్యప్రతినిధివర్గం డాక్టరు పీటర్‌కోస్ ఆ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం వెంటనే అమలులోకివచ్చి 1955 డిశంబరు 31 వరకూ ఉంటుంది. అవసరమయితే 1954 డిసెంబరులోగా కొన్నిమార్పులు చేయడానికి అంగీకరించ బడింది.

హంగేరీ ప్రభుత్వం ఇతరదేశాలతో కుదుర్చుకొన్న వాణిజ్య ఒప్పందాల మాదిరిగానే, దీనిని పరిగణిస్తుంది. ఇండియా హంగేరీ, ఎగుమతి దిగుమతి వ్యాపారానికి మారక సౌలభ్యం గల దేశంగా పరిగణిస్తుంది.

ఇండియానుంచి ఈక్రింది వస్తువులు ఎగుమతికి సిద్ధంగాఉన్నాయి. తేయాకు పొగాకు, సుగంధద్రవ్యాలు, జీడిపప్పు, లక్క, అవిశెనూనె, ఆముదం, హైడ్రోక్లోరేటు సూనెలు ముడిఇనుము, గొర్రె చర్మాలు, సాపుచేయబడిన తోళ్ళు గొఱ్ఱెరోమము, బట్టలనబ్బులు, టాయిలెట్ నబ్బులు, స్పిరిటు, గ్లిసరిన్, మైనము, చేపనూనె, మందులు ఆటవస్తువులు.

హంగేరీలో ఎగుమతికి ఈ క్రింది వస్తువులు సిద్ధంగా వున్నాయి. ఎలక్ట్రిక్ మోటార్లు, ఫ్యాక్టరీ సామానులు, యంత్రపరికరాలు, వ్యవసాయ పనిముట్లు, తొట్లు, ముద్రణ సామగ్రి ట్రాన్సుఫార్మర్లు, మొదలయినవి.

ఇండియాలో హంగేరీ ప్రభుత్వ వాణిజ్య ప్రతినిధివర్గాన్ని నెలకొల్పే విషయమై ఈ సందర్భంలో చర్చలు జరిగాయి.

ప్రభుత్వ ఆనుపత్రులలో అవినీతి

హ్యూమనిస్టుపార్టీ సత్యాగ్రహం జూలై 15కు వాయిదా

హయిద్రాబాదు, జూన్ 21

అఖిలభారత హ్యూమనిస్టు పార్టీ కార్యవర్గం నేడు సమావేశమై ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, ఎర్రగడ్డక్షయ ఆసుపత్రిలోని అవినీతిసందర్భములో ప్రారంభించడానికి లోగడ నిర్ణయించిన సత్యాగ్రహాన్ని జూన్ 22 తేదీన గాక జూలై 15 వ తేదీకి వాయిదా వేసింది. కేంద్ర ఆరోగ్యమంత్రిణి శ్రీమతిరాజకుమారి అమృతకౌర్ కు పంపిన మెమోరాండంకు సమాధానంకొరకు ఈలోగా పార్టీ ఎదురుచూస్తుంది.

రైల్వే వాణిజ్య మహాసభ

గోరఖ్‌పూర్, జూన్ 21

అఖిలభారత రైల్వే వాణిజ్యమహాసభ ఇక్కడ జూన్ 27వ తేదీనప్రారంభంకాగలదు. ఈమహాసభలో కేంద్ర డిప్యూటీమంత్రి శేషదేవ్ మాలవీయ రాజారాఘవేంద్ర ప్రభృతినారాయణ సింగ్ ఎమ్.ఎల్.ఏ. పాల్గొనగలరు.

(యు.పి.ఐ.)

సెంట్రల్ రైల్వే టెండరు

ది కంట్రోలర్ ఆఫ్ స్టోయిన్ సాప్సు, సెంట్రల్‌రైల్వే 3 వ ఫ్లోర్, వి. టి. ఎనెక్సి బిల్డింగ్, బొంబాయి, వారు సెంట్రల్‌రైల్వే స్టోయిన్‌సాప్ నికిందాబాదుకొఱకు తుర్‌దల్ మరియు గ్రామ్‌దల్ ప్రతిది 1100 మణుగులు సప్లయిచేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుడాక్యుమెంట్లు సెట్టు 1 కి రు. 1-0-0 చెల్లించిన ది కంట్రోలర్ ఆఫ్ స్టోయిన్‌సాప్సు, సెంట్రల్‌రైల్వే బొంబాయి వి. టి. లేక అసిస్టెంట్ కంట్రోలర్ స్టోయిన్ సాప్సు, సెంట్రల్ రైల్వే నికిందాబాదు నుండి కాని పొందవచ్చును.

టెండర్లు 30-6-54 తేది ఉ॥ 10-0 గం॥ లకు ముందుగా కంట్రోలర్ ఆఫ్ స్టోయిన్‌సాప్సు, సెంట్రల్‌రైల్వే 3 వ ఫ్లోర్ ఎనెక్సిబిల్డింగ్, బొంబాయి వి. టి. వారికి చేరవలెను.

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యునల్ విద్యార్థి గోష్ఠి

ఇండియాకు ఆహ్వానం

న్యూఢిల్లీ, జూన్ 22

న్యూయార్కు హెరాల్డుట్రిబ్యూన్ పత్రికా నిర్వాహకులు ప్రతిసంవత్సరము నిర్వహించే హైస్కూలు విద్యార్థుల గోష్ఠిలో పాల్గొనడానికి ఒక విద్యార్థిని [స్త్రీగాని పురుషుడుగాని] పంపవలసినదిగా ఈసంవత్సరం కూడా ఇండియా ప్రభుత్వాన్ని కోరారు. ఈగోష్ఠి 1955 మార్చినెలలోన్యూయార్కులో జరుపబడుతుంది. ఇండియానుంచి ఒక విద్యార్థిని ఈసంవత్సరం చివరలో అమెరికాకు పంపుతారు. ఆవిద్యార్థి అక్కడ మూడు నెలలపాటు వుండి ఆగోష్ఠిలో ఇండియా ప్రతినిధిగా పాల్గొంటారు. ఆగోష్ఠిలో అనేక దేశాల విద్యార్థులు పాల్గొంటారు.

ఆవిద్యార్థికి రాకపోకలఖర్చులుఇవ్వబడతాయి. ఆవిద్యార్థిఅమెరికాలో వున్న మూడు మాసాలు [1955 జనవరినుంచి మార్చివరకూ]న్యూయార్కు నగరంలోని హైస్కూలు విద్యార్థుల గృహాలలో అతిథిగా వుంటారు.ఆయన కూడా వారితోబాటుక్లాసులకుహాజరై స్కూలు కార్యక్రమంలోను, సాంఘిక కార్యక్రమంలోను పాల్గొంటారు.

ఇండియా ప్రభుత్వం ఈఆహ్వానాన్ని స్వీకరించి ఒక విద్యార్థి ప్రతినిధిని ఎన్నుకోడానికి నిర్ణయించింది. ఒక విద్యార్థిని ఎన్నికచేయడానికి 1954 ఆగస్టు 7 వ తేదీన ఇండియా అంతటా ఆంగ్లంలో ఒక వ్యాసరచన పోటీ జరుపబడుతుంది.

వ్యాస రచన పోటీ నిబంధనలు ఈ క్రింద ఉదాహరించబడ్డాయి.

1. 1954 సెప్టెంబరు 1 వ తేదీనాటికి 16 సంవత్సరాలపైన 18 సంవత్సరములోపు వయస్సుగల విద్యార్థులు [బాలురుగాని బాలికలుగాని]మాత్రమే ఈపోటీలో పాల్గొనవచ్చును.

2. 1954 ఆగస్టు 7 వ తేదిన ఉదయం 10 గంటలనుంచి ఈపోటీ జరుగుతుంది.

3. ఏవిషయాన్ని గురించి వ్యాసం వ్రాయవలసివున్నదీ పోటీ ప్రారంభించే సమయంలో చెల్లిస్తారు.

4. ఇండియాపౌరస్వత్వం జన్మతః సిద్ధించినవారే ఈపోటీలో పాల్గొనడానికి అర్హులు,

5. ప్రాథమిక ఎన్నికరాష్ట్ర ప్రభుత్వాలు,విశ్వవిద్యాలయాలు చేస్తాయి. అంతిమ నిర్ణయం ఇండియా ప్రభుత్వంచే చేయబడుతుంది.

న్యూయార్కు హెరాల్డుట్రిబ్యూన్ పత్రిక పంపిన ఆహ్వానాన్నిగురించి రాష్ట్రప్రభుత్వాలకు, విశ్వవిద్యాలయాలకు,హైస్కూళ్ళకు తెలియచేయబడింది. అన్ని కేంద్రాలలోను పైన పేర్కొనబడిన సమయంలో వ్యాస రచనపోటీనినిర్వహించడానికిఏర్పాట్లు చేయవలసినదిగా వారిని కోరడం జరిగింది. ఈపోటీలో పాల్గొన దల్చిన వారు తమ ప్రాంతాలలోని జిల్లా స్కూళ్ళ ఇన్సుపెక్టర్లనుగాని, విశ్వవిద్యాలయాల వైస్‌చాన్సలర్లనుగాని కలుసుకొని వివరాలు తెలుసుకోవచ్చును.

ఎగుమతి దిగుమతి సుంకాల ఆదాయం

కొత్తఢిల్లీ, జూన్ 22

ఇండియాలో 1954 మార్చినెలలో సముద్ర, భూమార్గాలద్వారా జరిగిన వాణిజ్యంపై విధించబడిన ఎగుమతిదిగుమతి సుంకాలవల్ల 1455 లక్షలరూపాయలు వసూలైనదని కస్టమ్సియల్ ఇంటెలిజెన్సు కార్యాలయంవారికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. గత సంవత్సరం అదేనెలకు 1302 లక్షల రూపాయలు వసూలైంది.

ఆ వసూలైన మొత్తంలో దిగుమతి సుంకాలక్రింద 1188లక్షల రూపాయలు, ఎగుమతిసుంకాలక్రింద 249లక్షల రూపాయలు వచ్చాయి. భూమార్గ వాణిజ్య సుంకాలవల్ల 181 లక్షల రూపాయలు వచ్చాయి.

ఎక్సైజు సుంకాలమొత్తం 889లక్షల రూపాయలు గతసంవత్సరం 766 లక్షల రూపాయలు.

1953 ఏప్రిల్ నుంచి 1954 మార్చి వరకూ కస్టమ్సు ఆదాయం, ఎక్సైజు ఆదాయం కలిసి 25533 లక్షల రూపాయలు. గతసంవత్సరపు మొత్తంఆదాయం 26174 లక్షల రూపాయలు. ఇందులో దిగుమతి సుంకాలవల్ల 12028 లక్షల రూపాయలు,ఎగుమతిసుంకాలవల్ల 3854 లక్షలరూపాయలు.

ఇండియా పట్ల అమెరికా ఆసక్తి

2

ఇండియాలో ఎన్నికలు

ఇండియాకు గత సంవత్సరంనుంచి రాజకీయంగా ఒక ప్రధానఘట్టం ప్రారంభమయింది. ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినపిమ్మట మొదటిసారి దేశమంతటా ఎన్నికలు 1951 అక్టోబరు 1952 ఫిబ్రవరి మధ్య జరిగాయి. దేశంలోని అనేకప్రాంతాలలో వాతావరణ పరిస్థితుల కారణంగాను, రాకపోకల ఇబ్బందుల కారణంగాను ఈ ఎన్నికలు జరగడానికి ఇన్నినెలలు పట్టింది.

పరిమితమైన వోటింగు హక్కుతో బ్రిటిష్ పరిపాలనకాలంలో ఇండియాలో ఇంతకుపూర్వం అనేకసార్లు ఎన్నికలు జరిగినప్పటికీ, వయోజనుల వోటింగు హక్కుతో జరిగిన మొట్టమొదటి ఎన్నికలు ఇవే. ఇంతకు పూర్వమెన్నడూ వోట్లు చేయడానికి అనుమతి లభించని రైతులు, గ్రామీణులు, స్త్రీలు బెలబెల పోలింగుస్టేషనులకువెళ్ళి తమ వోట్లు వేశారు. మొత్తం పదికోట్లమందికిపైగా ఈఎన్నికలలో పాల్గొన్నారు.

ప్రధానమంత్రి నెహ్రూ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. ఆయన నాయకత్వానగల కాంగ్రెసు పార్టీకి మొత్తం వోట్లలోసూటికి 45 వంతులు వచ్చాయి. 489 పార్లమెంటు సీట్లలోను 363 సీట్లు గెలుచుకుంది. రాష్ట్ర శాసనసభలలో ఒక్కటి మినహాగా మిగతా అన్నిటిలోను కాంగ్రెసుపార్టీయే అధికారంలోకి వచ్చింది.

ఈ ఎన్నికలవల్ల రెండు ప్రమాద సూచనలు గోచరమయాయి. ఈ రెంటికీ బహుశా అవినాభావ సంబంధం కూడా వుండివుండవచ్చు. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు జరపడంలో జరిగిన ఆలస్యానికి వోటర్లు అసంతృప్తిని ప్రకటించారు. రెండవ విషయం, కమ్యూనిస్టులకు తగినంతబలం వున్నట్లు తేలింది. మొత్తం వోట్లలో కమ్యూనిస్టులకు వచ్చినది అట్టేఎక్కువ లేనప్పటికీ, కొన్ని ప్రత్యేకప్రాంతాలలో వీరి బలం కేంద్రీకృతం కావడం ఆందోళన కరమయింది.

కల్లోలితమైన ఆసియాలో ప్రజాస్వామిక దుర్గాలుగా వుండడానికై ఇండియాకు, దాని పొరుగురాజ్యాలకు సహాయం చెయ్యడం మనలక్ష్యం.ఇండియా ప్రజల యోగక్షేమాలు, అభ్యుదయం స్వతంత్ర ప్రపంచంమనుగడకు ముఖ్యమైనవి కనుక, వారు వాటిని సాధించేటట్లు చెయ్యదలచాం.

ప్రజాస్వామ్యాన్ని ఆచరణలో పెట్టడానికే ఇండియా ప్రజలు నిశ్చయించుకున్నారు. అందువల్ల వారికి మనం ముఖ్యమైన సహాయాన్ని చేయగలం. వారి ప్రయత్నాలు సఫలీకృతం కావడానికి మనం భారతీయులకు తోడ్పడినట్లయితే వారు మన బ్రతుకంతా ఆధారపడ్డ స్వాతంత్ర్యం మరింత శక్తిమంతం కావడానికి దోహదం చెయ్యగలరు.

ఇండియాలో ప్రజాస్వామ్యం విజయవంతమైతే, అది ఆగ్నేయఆసియా కంతకూ అండగా వుంటుంది. అదివిఫలమైతే ఆసియాలో పరిస్థితి నిజానికి అయోమయ మవుతుంది.

ఇండియా: రాజకీయాలు ప్రజలు

ప్రాచీనమైన భారతదేశం అనేక శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనయింది. గత 200 సంవత్సరాలలోను చాలాకాలంపాటు బ్రిటిష్ సామ్రాజ్యంలో అది మహోజ్జ్వలమణిగా విరాజిల్లింది.

ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం భారత జాతీయ కాంగ్రెసుపార్టీ గాంధీ నెహ్రూల నాయకత్వాన స్వాతంత్ర్యోద్యమాన్ని కొనసాగించింది. చివరకు ఈ స్వాతంత్ర్యం 1947 5 వ తేదీన సిద్ధించింది. అప్పుడు ఇండియా, పాకిస్తాన్ అనే రెండు దేశాలుగా బ్రిటిష్ ఇండియా విభజించబడింది.

గ్రేట్ బ్రిటన్‌లోవలే పార్లమెంటరీ విధానం ప్రకారం ఈనాడు ఇండియా ఫెడరల్ రిపబ్లిక్ పరిపాలన జరుగుతున్నది. ప్రధానమంత్రి ఆధ్వర్యాన ఒక మంత్రివర్గం ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నది. ఇండియా అధ్యక్షుడు ప్రధాన మంత్రిని ఎన్నుకుంటాడు. మంత్రివర్గంలోని మిగతా సభ్యులను కూడా. ప్రధానమంత్రి సలహా ప్రకారం అధ్యక్షుడే నియమిస్తాడు

ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గం పార్లమెంటుకు బాధ్యులై వుంటారు. దేశాన్ని పరిపాలించడం,దేశం యొక్క ఆర్థికాభివృద్ధికి గాను కార్యక్రమాలను తయారుచేయడం వారివిధి. మంత్రివర్గం చేసిన సూచనలను పార్లమెంటు త్రోసిపుచ్చినా, మంత్రివర్గం చేసిన ముఖ్యమైన నిర్ణయాన్ని దేనినైనా పార్లమెంటు బలపరచకపోయినా మంత్రివర్గం రాజీనామా నివ్వాలి. అప్పుడు కొత్తగా జనరల్ ఎన్నికలు జరగాలి. గాంధీజీ రాజకీయవారసుడు జవహర్‌లాల్ నెహ్రూ ఇండియా స్వాతంత్ర్యాన్ని సాధించినప్పటి నుంచీ ప్రధాన మంత్రిగా వుంటున్నాడు. 30 సంవత్సరాలకుపైగా ఆయన భారతజాతీయోద్యమసారథి. స్వాతంత్ర్యసాధనకై ఆయన వహించిన సారథ్యంఫలితంగా అనేక సంవత్సరాలపాటు జైదులోనే గడిపాడు. ఇండియాలోనేకమతాలు అనేక రాజకీయ పక్షాలు వున్నప్పటికీ, తమ నాయకులందరిలోను నెహ్రూ మాత్రమే అత్యధికసంఖ్యాకుల కోర్కెలు తీర్చగలవాడని ఎక్కువమంది భారతీయులు విశ్వసిస్తారు.

ప్రపంచంలోవున్న లిఖిత పూర్వకమైన రాజ్యాంగ చట్టాలన్నింటిలోనూ ఇండియా రాజ్యాంగచట్టం పెద్దది. దానిలో కొంత భాగం- ముఖ్యంగా హక్కుల బిల్లుకు సంబంధించిన సెక్షనులు- చాలావరకుఅమెరికారాజ్యాంగ చట్టంలో రచించబడినసిద్ధాంతం ప్రకారం తయారుచెయ్యబడింది. ఇండియా రాజ్యాంగ చట్టంప్రకారం ప్రదేశప్రభుత్వాలకు అనేక అధికారాలు యివ్వబడినప్పటికీ, ప్రదేశ ప్రభుత్వాలపేరు చెప్పి చట్టంలో ఇదమిత్థంగా పేర్కొనబడని అధికారాలూ, శేషా, కేంద్ర, ప్రదేశ ప్రభుత్వాలకు పాలు వున్నట్లు పేర్కొనబడని అధికారాలూ కేంద్ర ప్రభుత్వానివే.

ఇండియా, అమెరికాల మధ్యగల తదితర అనుబంధాలనుగురించి నెహ్రూ సోదరి, అమెరికాలో ఇండియా మాజీ రాయబారిణి అయిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇలా ప్రకటించింది:

"మా స్వాతంత్ర్య పోరాటానికి, మీ స్వాతంత్ర్య పోరాటానికి మధ్య మా నాయకులకు చాలాపోలికలు కనుపించాయి. అబ్రహాం లింకన్‌ను ఆదర్శంగా పెట్టుకొనడంవల్లను, జఫర్సన్, పెయిన్ రచనలవల్లను, మీ స్వాతంత్ర్య ప్రకటనలోని ఉదాత్త సత్యాలవల్లను మా నాయకులకు ఉత్సాహం కలిగింది. ఇండియా రిపబ్లిక్ రాజ్యాంగ చట్టపు ముసాయిదాను తయారు చేసే విషయంలో మీ రాజ్యాంగ చట్టం మా శాసనసభ్యులకు చాలా విశాల తోడ్పడింది. అదేవిధంగా, మీ పూర్వీకులైన ఆదర్శప్రాయ నాయకులను ఉదాహరణగా తీసుకొని మేము మహత్తర లక్ష్య సాధనకు కృషిచేశాం."

ఢిల్లీ రేడియో కేంద్రం

పంజాబీ కార్యక్రమ ప్రసారం

న్యూఢిల్లీ, జూన్ 22

ఆల్ ఇండియా రేడియో న్యూఢిల్లీ కేంద్రంనుంచి ప్రసారం చేయబడుతున్న పంజాబీ కార్యక్రమాలు నిలిపివేయబడతాయని పత్రికలలో ప్రచురించబడిన వార్తలు సత్యదూరమైనట్టివి. ఆవార్తల నాధారంగా తీసుకొని కొందరు శ్రోతలు పంజాబీ కార్యక్రమాలు నిలిపివేయరాదని జాబులు వ్రాశారు పంజాబీ కార్యక్రమం ఢిల్లీ కేంద్రంనుంచిమామూలుప్రకారం ప్రసారం చేయబడుతుంది.

పద్మసాలి భవన నిర్మాణం

హయిద్రాబాద్, జూన్ 22

పద్మసాలి మహాసభ అధ్యక్షులు కొండా లక్ష్మన్, కార్యదర్శులు బి. రామచంద్రయ్య, కె. శ్రీరంగం, శ్రీయుతులు రామస్వామి, వెంకయ్య, సి. ప్రభుద్ నిన్నటిదినం పద్మసాలి హాస్టలుయొక్క 200 అడుగుల బేస్‌మెంట్‌ను త్రవ్వడంలోపాల్గొన్నారు. పద్మసాలి భవన నిర్మాణానికై పద్మసాలి సభ్యులు ప్రతి ఆదివారం ఐచ్ఛికంగా కొంతసేపు కాయకష్టం చేయడానికి నిర్ణయించుకొన్నారు.

ఎ. ఎన్. ఎస్.

కోటి రూపాయల హుండీలు

అమ్మకానికి ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు నిర్ణయం

హయిద్రాబాదు, జూన్ 22

అఖిలభారత ఖాదీ మరియు గృహపరిశ్రమలబోర్డు భారతప్రభుత్వ ఆమోదముతో ఒకకోటి రూపాయలహుండీలు ఈసంవత్సరం ప్రజలకు అమ్మడానికి నిర్ణయించినది.

గాంధీజీ జయంతిదినమగు అక్టోబర్ 2వతేదీనుండి ఈ హుండీలు అమ్మకము నకు లభింపగలవు. ఖాదీని దేశంలో వ్యాప్తం చేయుటయే ఈ హుండీల అమ్మకంలోనిముఖ్యోద్దేశము. హైద్రాబాద్ నమితి ఈరాష్ట్రములోని ఖాదీ ప్రియులకొరకై రూపాయలు రెండు నోట్లు ఖరీదుచేసే హుండీలు తెప్పించదలుస్తున్నది. (యు.పి.ఐ)

కాక్రపార్ వైర

బొంబాయి, జూన్ 22

కాక్రపార్ వైర, కాలవ ప్రాజెక్టు నిర్మాణంలో మిగిలిపోయిన భాగాన్ని బొంబాయి ప్రభుత్వంతరఫున ఇంత వరకూ సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారునిర్వహించారు. ఇప్పుడు ఇండియా ప్రభుత్వం ఆమోదంతో బొంబాయి ప్రభుత్వం నిర్మాణ కార్యక్రమాన్ని స్వీకరించింది.

ఈ వైర నిర్మాణం పూర్తి అయితే సుమారు రెండేల ఎకరాలు సాగుచేయడానికి వీలవుతుంది.

జపాన్ పద్ధతిన వరి సాగు

కేంద్రం చేఆరుగురు అధికారుల నియామకం

కొత్తఢిల్లీ, జూన్ 22

జపాన్ వరిసాగుపద్ధతిని దేశంలో మరింత వ్యాప్తంలోనికి తేవడానికై భారతప్రభుత్వం దేశాన్ని ఆరుప్రాంతాలుగాచేసి ఆరుగురు కేంద్ర ప్రచారక ఆఫీసర్లనునియమించినది. హైద్రాబాద్ మరియు మధ్యప్రదేశ్‌లు కలసి మూడవ ప్రాంతం కాగలదు.

ఈ ఆరుగురు ఆఫీసర్లు ఈరంగంలో పూర్వానుభవం కలవారు.వీరిని రాష్ట్రప్రభుత్వముల వ్యవసాయశాఖలుతండి ఏరుకొనడం జరిగినది. ఈ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి జపాన్‌పద్ధతి వరిసాగు ఉద్యమానికి కండ్లు చెవులుగా వ్యవహరించడమే కాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ఉద్యమ సందర్భంలో అవసర ప్రచారాన్ని సహాయాన్ని చేసిపెట్టి అవి వరి ధాన్యపుఉత్పత్తిలో తమ గరిష్ట ప్రమాణాన్ని, అందుకొనేందుకు తోడ్పడగలరు.

(ఎ. ఎన్. ఎస్.)

తులసిరెడ్డి హత్యకేసు

నిందితుల విచారణ ప్రారంభం

సికింద్రాబాదు, జూన్ 22

డిస్ట్రిక్టు సెషన్సుజడ్జి శ్రీ బల్వంతరావు ఘాటేగారు నిన్న తులసిరెడ్డి హత్యలో పాల్గొన్నట్లు అనుమానింపబడిన "గాలిగూడా పులి" అనబడే పుల్లేశము,బండినారాయణరెడ్డి,యాదగిరిరెడ్డి అనే తండ్రికొడుకులను ప్రాసిక్యూషను తరఫున మిస్టర్ సిద్దికి అన్వారి అను 4 గురితోపాటు నిందితులయిన మరినలుగురి సాక్ష్యము విన్నారు.

ప్రాసిక్యూషను వారి కథనంప్రకారం నిందితులుసికిమృతునికిఒక భూమి విషయమైతగాదాఉంది. మొదటిముద్దాయి బండి నారాయణరెడ్డి తన కొడుకుతో పాటు తులసిరెడ్డి హత్యవిషయమున ఇతర నిందితులతో కుట్ర పన్నినాడు. హత్యజరిగిన నాడు తులసిరెడ్డి రామనరసయ్యతో పాటు పుట్లీబాలి గుండా వెళ్ళుచుండగా పుల్లేశం కత్తితో పొడిచాడని చెప్పబడుతున్నది. ఆసుపత్రికి చేర్చే లోపుననే తులసిరెడ్డి ప్రాణము విడిచాడు. పోలీసువారి ఆచూకీలో పోలీసులు నిందితుల నందరినీ అరెస్టు చేసి హత్యలో ఉపయోగించ బడ్డట్టుగా అనుమానింప బడిన ఒక కత్తిని కూడా (హజరు) దాఖలుచేశారు.

ప్రాసిక్యూషను తరఫున మొత్తము 15 సాక్ష్యులు విచారించబడ్డారు.

ఈ కేసు శాలాపు మిగతా విచారణ వాయిదా వేయబడింది.

ఎ. ఎన్. ఎస్

ధాన్యం ధర తగ్గుదల

బొరంగాబాద్, జూన్ 22

ధాన్యంధరలు తగ్గడంవల్ల ఇక్కడి మార్కెటులో మందగొండితనం ఏర్పడినది. [యు. పి. ఐ]

అంతరానితనం నిర్మూలన

ప్రభుత్వోద్యోగులకు సర్క్యులర్

పాట్నా, జూన్ 22

ఏ విధంగాను తాము అంతరానితనాన్ని అవలంబించమని ప్రమాణము చేయడానికి ప్రభుత్వ ఉద్యోగులందరికీ భారతి ప్రభుత్వము ఒక సర్క్యులర్ జారీచేయడాన్ని గురించి ఆలోచిస్తున్నదని కేంద్రరవాణాల మంత్రి శ్రీ జగజ్జీవనరాం అన్నారు.

బీహారు హరిజన సంక్షేమ సంఘ సన్మానానికి సమాధానం చెబుతున్న శ్రీ జగజ్జీవనరాం అంటరానితనాన్ని అవలంబించే వారిని ఉద్యోగాలలో చేర్చుకోరాదని ఈ సర్క్యులర్ నిషేధిస్తుందని అన్నారు.

నూతన రికార్డు

1 మైలుకు 3 నిముషాల 58 సెక్షన్లు

తార్కు, ఫిన్లండ్, జూన్ 22

మేల్బోరన్ వ్యవసాయ విద్యార్థి జాన్‌లాండి (24) ఒక మైలు మరియు 15 వందల మీటర్ల ప్రపంచ రికార్డును నేడు అతిక్రమించాడు.

అతడు మైలును 3 నిముషాల 58 సెకన్లలో పూర్తి చేశాడు. గత మేలో ఆక్సుఫర్డులో జరిగినపోటీలో రోజర్ బన్నిస్టర్ మైలును 3 నిముషాల 60.4 సెక్షన్లలో పూర్తిచేసి స్థాపించిన ప్రపంచ రికార్డును యిప్పుడు క్రొత్త రికారు సృష్టించ బడిందన్న మాట.

కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డు

క్రొత్తసభ్యుడు

న్యూఢిల్లీ, జూన్ 22

ప్రఖ్యాత కళా విమర్శకుడు, బొంబాయి సిటీ సివిల్ కోర్టు మాజీన్యాయమూర్తి అయిన శ్రీ కార్లు జె. ఖండాలవాలా కేంద్రఫిల్ము సెన్సారు బోర్డు సభ్యుడుగా నియమించబడ్డారు. ఆయన సుప్రసిద్ధమయిన అనేక గ్రంథాలను వ్రాశారు. ఇండియా ప్రభుత్వ కళా సంపద కొనుగోలు సంఘం సభ్య

గ్రామ వార్తలు

దేవరకొండ వార్తలు

దేవరకొండ, జూన్ 22

18-6-54 దేవరకొండ ప్రసూతి శాల ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ శ్రీ మెహిదీ నవాజ్ జంగ్ వైద్యశాఖా మంత్రిగారు ఇక్కడికివచ్చిరి. ప్రారంభోత్సవమునందు సుమారు (1500) ప్రజలు పాల్గొనిరి. దేవరకొండ తాలూకా రైతులపక్షాన శ్రీ కొండల్ రావుగారు స్వాగతపత్రము హిందీలో చదివిరి. తెలుగులో శ్రీ పుల్లారెడ్డిగారు చదివిరి. తర్వాత శ్రీ మంత్రిగారు ఉపన్యసించుచు దేవరకొండ తాలూకా కరువు ప్రాంతము అయినప్పటికి ఇక్కడి రైతులు ఉత్సాహముతో చందాలు యిచ్చి ప్రసూతిశాల ఏర్పాటుచేసుకొన్నందులకు చాల సంతోషించుచు శివన్నపేట గూడెం దనాభాన కొరకై సెలబక్కంటికి (100) రూపాయలు గవర్నమెంటుపక్షాన యిచ్చుటకు వాగ్దానము చేసిరి. తాలూకా గ్రామాదులలో మెడిసన్ బాక్స్ (మందులపెట్టెలు 26 ఇచ్చుటకు మంజూరిఇచ్చిరి. తదుపరి "టాకా"కు వెళ్ళి వ్యవహార పరిస్థితులు తెలిసికొని అచ్చటివుండి అనాథశాలకుపోయి, గ్రుడ్డివాండ్లను గూనివాండ్లను చూచి వాండ్లకు క్రొత్తవస్త్రాలు పంపిణీచేసిరి. తదుపరి హాస్టలుకు వెళ్ళి చూచిరి. హైస్కూలు బిల్డింగు శేనందున చాలా రోజులనుంచి దేవరకొండ రైతులు ఆందోళనచేస్తున్నట్లు తెలుసుకొని మంత్రిగారు స్కూలుబిల్డింగుకట్టడానికి తగు సహాయము చేయగలందులకు శ్రీ నల్లగొండ కలెక్టరు గారితో చెప్పిరి. తరువాత డాక్ బంగ్లాకుపోయి అచ్చట ప్రభుత్వ ఉద్యోగులు యితర ప్రముఖులు మరియు రైతులతో కలిసి మాట్లాడిరి. సుమారు పగలు ఒంటిగంటకు దెందిప్రాజెక్టుకు వెళ్ళిరి.

జిల్లా మేరుమహాసభ

నల్లగొండ, జూన్ 22

ఇటీవలనే ఇచట శ్రీ ఇ. నరసయ్య పౌరాంట జరిగిన మేరు [దర్జీ]వర్గ సభ్యుల సమావేశములో డిస్ట్రిక్టు మేరుమహాసభకు శ్రీ గంజిరాములు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

డాక్టరు ఎ. శ. రంగా ఉపాధ్యక్షులు, వి. చిన్న పిచ్చయ్య కార్యదర్శి, తల్లా సోమయ్య సహాయ కార్యదర్శి. టి. పిచ్చాలు, కోశాధి పతిగాను కార్యవర్గ సభ్యులు ఎన్నికైరి.

నూతనముగా ఎన్నికయిన అధ్యక్షుడు మహిళా శాఖలలో ప్రచారము నిమిత్తం అన్ని తాలూకాలూ పర్యటించగలరు. ఎ. ఎస్. ఎస్

శంకరపల్లి ప్రభుత్వపాఠశాల

శంకరపల్లి, జూన్ 22

శంకరపల్లి విద్యాసంఘ అధ్యక్షులు మిరియాల ఈశ్వరయ్యగారి దినపత్రికా ప్రకటనచేయుచున్నారు.

శంకరపల్లి స్టేషన్ తాలూకా సంగారెడ్డి జిల్లా మెదకు ప్రభుత్వ పాఠశాలలో నేటివరకు ఆరవ (6) తరగతియే యుండెను. ఏడవతరగతినభిలషించు కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు కేవలము ఆర్థికపరిస్థితులు బాగలేకనో, హయిద్రాబాదునందు వసతులయేర్పాటుచేయజాలకనో, నగరములో అసౌకర్యములను భరింపజాలకనో తమ బాలురకు విద్యనుండి విరమింపచేయుచున్నారు. శంకరపల్లి మరియు పరిసర ప్రాంతప్రజల యిబ్బంది నివారణార్థమై శంకరపల్లి పాఠశాలయందు ఏడవ తరగతి నెలకొల్పబడినది. అట్టిసువరణ అవకాశమును జారవిడువక తమ బాలురను ఏడవతరగతి యందుచేర్చి తగినంత లాభము పొందగలరని మనవిచేయుచున్నాను.

అనాథ ఆశ్రమము

దేవరకొండ, జూన్ 22

18-6-54 శ్రీ మెహదీనవాజ్ జంగ్ బహద్దరు ఆరోగ్యశాఖమంత్రి గారు సుమారు 11 గంటలకు అనాథఆశ్రమమునకువచ్చి గ్రుడ్డివాండ్లకు కుంటివాండ్లకు 30 మందికి క్రొత్త వస్త్రాలు దానముచేసిరి. అదేరోజు 150 మంది అనాథులకు కమెటీవారు అన్నదానముచేసినారు. అనాథులకొరకై రు.2300 పెట్టి ఒక బిల్డింగు కట్టియున్నది. అందులో గుడ్డివాండ్లు కుంటివాండ్లు వుందురు. వాండ్లకొరకై శ్రీ మంత్రిగారు 50 రూపాయలు దానము పంపించగలనని వాగ్దానముచేసినారు. అనాథ కమెటీలో శ్రీ తహశీలుదారుగారు కూడా అధ్యక్షులుగానున్నారు. శ్రీ స్వామి జగన్నాథశాస్త్రిగారు కొద్దిరోజులనుండి ఈ అనాథ ఆశ్రమముకొరకై కృషి సల్పుచు సహాయపడుచున్నారు.

సింగపూర్‌కు తపాలు

మద్రాసు, జూన్ 22

యస్. యన్. జిలగోపాల్ నౌకా జాక్ 24వ తేదీన మద్రాసునుంచి సింగపూర్‌కు వెడుతుంది. మద్రాసు నగరంలోని సబ్‌పోస్టాఫీసులలో 23వ తేదీ ఉదయం 10 గంటలవరకు పోస్టుచేయబడిన తపాలు, జి. పి. ఓ లో మధ్యాహ్నం 3 గంటలవరకూ వేయబడిన తపాలు ఆ నౌకకుఅందింపబడుతుంది.

దుగ్గిరాల ఉపఎన్నిక

కాంగ్రెసు విజయావకాశం

దుగ్గిరాల, జూన్ 20

గుంటూరు జిల్లాలోని ఆంధ్రశాసన సభకు దుగ్గిరాల నియోజకవర్గ ఉపఎన్నిక సందర్భంగా నేడు పోలింగ్ మరుసటగా ప్రశాంతంగా జరిగింది. కాంగ్రెసు కమ్యూనిస్టు, కృషికర్లోక్ పార్టీలు మూడూ పోటీ చేస్తున్న ఈ నియోజకవర్గ ఎన్నికఫలితం రాష్ట్ర రాజకీయాలపై తగినంత ప్రభావాన్ని చేస్తుందని భావించబడుచున్నది- ఎక్కువ ఓట్లు కాంగ్రెసుకే పడిశంటాయని, ఏ పరిస్థితిలోను కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందడని భావించ బడుచున్నది. ఎవరు గెలుపొందినా ఈ ఫలితానికి చాల ప్రాముఖ్యం ఉండగలదని చెప్పబడుచున్నది-

నిర్వాసులకు నష్ట పరిహారం

క్రొత్తఢిల్లీ, జూన్ 22

పశ్చిమ పాకిస్థాన్ నుంచి వచ్చిన నిర్వాసులకు నష్టపరిహారాన్ని గురించి గతవారం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోబడ్డాయి. పునరావాస శాఖల కార్యదర్శులు, శరణార్థుల ఆస్తిపాస్తుల రక్షణ శాఖ ఉద్యోగులు, పునరావాస శాఖమంత్రులు విడివిడిగా సమావేశమై కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. నష్ట పరిహారాన్ని కోరుతూ దరఖాస్తులు పంపేవారినేగాక, హక్కు వున్నవారందరూ దరఖాస్తులు పంపాలనీ చీఫ్ సెటిల్మెంటు కమిషనరు, పునరావాస శాఖల కార్యదర్శులు గల ఒక ప్రత్యేక సంఘం ఆదరఖాస్తులను పరిశీలించాలని నిర్ణయించబడింది.

ఇండియన్ యూనియన్ ఫైనాన్సు కార్పొరేషన్

ప్రభుత్వంచే గుర్తించబడలేదని ప్రకటన

క్రొత్తఢిల్లీ, జూన్ 22

"ఇండియన్ యూనియన్ ఫుయినాన్స్ కార్పొరేషన్" అనే పేరుతో న్యూఢిల్లీలో వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిని గురించి వివరములు తెలియచేయవలసినదిగా అనేకమంది ఇండియా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆసంస్థ ఇండియా కంపెనీల చట్టం క్రిందగాని బ్యాంకింగు కంపెనీలచట్టం క్రిందగాని రిజిస్టరు చేయబడలేదనీ ఇండియా ప్రభుత్వానికిగాని, ప్రభుత్వంలోని ఏ ఒక్క శాఖకుగాని ఆ సంస్థతో సంబంధం లేదని తెలియచేయడమైనది.

సిమ్లాలో గోధుమ పరిశోధన కేంద్రం

న్యూఢిల్లీ, జూన్ 22

న్యూఢిల్లీలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంవారు సిమ్లాలో నెలకొల్పిన గోధుమ పరిశోధన కేంద్రం నూతన భవనానికి జూన్ 18 వ తేదీన కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం జరిపారు. చాలాకాలంనుంచి ఈగోధుమ పరిశోధన కేంద్రానికయ్యే ఖర్చు న్యూఢిల్లీలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంవారే భరిస్తున్నారు. అక్కడ జరుగుతున్నపరిశోధనల ప్రాముఖ్యాన్ని బట్టి గోధుమపరిశోధన కేంద్రాన్ని ఇటీవలే ఇండియాప్రభుత్వం తీసుకొన్నది. కేంద్రప్రభుత్వ ఆహారవ్యవసాయ శాఖవారు నిర్వహిస్తున్న ప్రాంతీయ పరిశోధన కేంద్రాలలో ఇది ఒకటి.

తెగుళ్లు మొదలైనవాటి కారణంగా ఇండియాలో గోధుమపంట ప్రతి సంవత్సరం దెబ్బతింటున్నది. ఇండియాలోని వివిధ ప్రాంతాలను ఉపయోగించే తెగుళ్ళకు తట్టుకొనే గోధుమ విత్తనాలను తయారుచేస్తే భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిచెందుతుంది.

న్యూఢిల్లీలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో గత 45 సంవత్సరాల నుంచీ కృషిసాగుతున్నది. మొదట్లో నాణ్యమైన గోధుమను పండించడానికి కృషిసాగించబడింది గాని తెగుళ్ళను తట్టుకొనే విత్తనాలు తయారుచేయడానికి ప్రయత్నం జరుగలేదు. ఇప్పుడు సాగించబడిన పరిశోధనల ఫలితంగా ఎన్.పి. 710,718,761 గోధుమ విత్తనాలుఅత్యంత శ్రేష్ఠమైనవని నిరూపించబడ్డాయి. ఉత్తర భారతంలో ఆరకాలు ఎక్కువగా ఉపయోగంలోవున్నాయి.

తెగుళ్ళను తట్టుకోగలిగిన గోధుమ రకాలను తయారుచేయడానికి ఇండియాలో ఇప్పుడు దేశవ్యాప్తంగాకృషి సాగించబడుతున్నది. ఇక్కడ తయారు చేయబడిన గోధుమ విత్తనాలు విదేశాలలో కూడా ఉపయోగించబడుతున్నాయి.

ఔరంగాబాద్‌లో కార్మిక కాలనీ

ఔరంగాబాద్, జూన్ 22

కైలే ఆర్క్ బిల్డింగ్సువద్ద లేబర్ కాలనీకి కలక్టర్ ఎస్. శ. పిన్లా శంకుస్థాపనను చేశారు. భారత ప్రభుత్వం దీనికొరకై రు. 5 లక్షల గ్రాంటు ఇచ్చినది. వెయ్యి రూపాయలకు ఒకటి చొప్పున 300 ఇండ్లు కట్టబడగలవు. (యు.పి.ఐ)

ఢిల్లీకి చైనా ప్రధాని రాక

ప్రపంచ శాంతి సమస్యలపై నెహ్రూతో చర్చలు

బొంబాయి, జూన్ 22

చైనా ప్రధాన మంత్రి చౌ-ఎన్-లై గురువారం మధ్యాహ్నం న్యూఢిల్లీ వస్తారని నేడిక్కడ ప్రకటించబడింది. ఆయన ఢిల్లీలో ఎన్నిరోజులుంటారో లేక తిరిగి జెనీవాకు వెడుతారో లేదో తెలుపబడలేదు. ప్రపంచ శాంతి సమస్యలు; ముఖ్యంగా ఇండో-చైనా కొరియా పరిస్థితులను ప్రధాని నెహ్రూతో స్వయంగా చర్చించడానికిగాను ఆయన వస్తున్నట్లు తెలుస్తున్నది.

జెనీవా సమావేశంలో చైనా ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన చైనా ప్రధానిని ఇండియాకు గొనిరావడానికి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ప్రత్యేక విమానం ఒకటి జెనీవా వెడుతుంది. ఈ విమానం వేటిరాత్రి జెనీవా వెళ్ళి చైనా ప్రధానితో బుధవారం నాడు జెనీవావిడిచి గురువారం (జూన్ 24) మధ్యాహ్నం ఢిల్లీ చేరుకొంటుంది.

చైనా ప్రధాని వస్తున్నందున రేపు బయలుదేరి 10 రోజుల హిమాచల్ ప్రదేశ్ పర్యటనకు సిమ్లా వెళ్ళవలసిన ప్రధాని నెహ్రూ తన పర్యటనను రద్దు చేసుకొన్నారు.

ప్రపంచ ఆటవిక సంపద నిపుణుల మహాసభ

సెక్రటరీ జనరల్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 22

ఇటీవల వరకూ కేంద్ర ప్రభుత్వ అటవీ శాఖ ఇన్సుపెక్టరు- జనరలుగా ఉన్న శ్రీ యమ్. డి. చతుర్వేది 1954 డిసెంబరు 11 నుంచి 22 వరకూ డెహ్రాడూన్‌లో జరుగనున్న ప్రపంచ ఆటవిక సంపద నిపుణులమహాసభకు సెక్రటరీ జనరలుగా నియమించబడ్డారు. ఈ మహాసభ ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘం ఆధ్వర్యాన డెహ్రాడూన్‌లో ఇండియా ప్రభుత్వ ఆహ్వానంపై జరుగుతున్నది. ఈ మహాసభను ప్రారంభించడానికి ఇండియా అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అంగీకరించారు.

లోకసభ సమావేశం

క్రొత్తఢిల్లీ, జూన్ 22

లోక్‌సభ వచ్చే సమావేశం 1954 ఆగస్టు 23వ తేదీ ఉదయం 8 గంటల 15 నిముషాలకు జరపడానికి నిర్ణయించబడింది.

డాక్టర్ ఫిషర్ హైద్రాబాద్ రాక

హయిద్రాబాద్, జూన్ 22

కలోన్ యూనివర్సిటీలో అర్బియాలజీ ప్రొఫెసర్ డా॥ ఫిషర్ ఇండో-జర్మన్ టెక్నికల్ కోఆపరేషన్ ప్రోగ్రాం పథకారం పరస్పర వినిమయ ప్రాతిపదికపై ప్రస్తుతము ఒక స్వల్ప కాల పర్యటనకొరకు హయిద్రాబాదుకు వచ్చారు.

డా॥ ఫిషర్ 6 నెలలు 8 నెలల వరకు ఇండియా పర్యటనచేయగలరు.

హయిద్రాబాదులో పురాతత్వ ప్రాముఖ్యము, శిల్పప్రాముఖ్యముగల వివిధములైన కట్టడములను సందర్శించారు.

హయిద్రాబాద్ రాష్ట్రపు వైస్ ఛాన్సలర్ మిస్టర్ ఫయాజుద్దీన్, ఇన్‌ఫర్మేషన్ డిపార్టుమెంటు అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఈశ్వరరాజు మాథూర్ తోనూ కలసినిన్న డా॥ ఫిషర్ హయిద్రాబాద్ హైకోర్టు భవనమును తిలకించారు. (ఎ.ఎన్.ఎస్.)

స్పెక్టేటర్ ప్రారంభోత్సవం

హయిద్రాబాద్, జూన్ 22

హయిద్రాబాద్ రాష్ట్ర సాంఘిక సేవా సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి విమలాదేవి మేల్‌కోటేగారు జూన్ 23 న సాయంత్రం గం॥ 5-45 లకు అబిడ్ కార్నర్‌లోని న్యూవనంత విహార్ [హోటలు]లో "స్పెక్టేటర్" అను వారపత్రికకు ప్రారంభోత్సవం చేస్తారు.

సదరు పత్రికకు సంయుక్త సంపాదకులు శ్రీయుతులు ఎ. శ. దీక్షిత్, వి. హెచ్. దేశాయిగారలు ఈవిషయమును ఉద్ఘాటిస్తూ తోటిపత్రికా సంపాదకులందరూ తప్పనిసరిగా ఇందు పాల్గొని ఈకార్యక్రమమును విజయవంతం చేయవలసినదని అభ్యర్థిస్తున్నారు.

హయిద్రాబాద్ రాష్ట్రమునకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా వ్యవహరించుచున్న శ్రీ డి.జి.బిందూగారు ఈపత్రికకు ప్రారంభోత్సవం చేస్తారని లోగడ సంయుక్త సంపాదకులచే తెలియపరచబడిన ప్రకారం జరుగకపోయినప్పటికీ వారుమాత్రం ఈఉత్సవంలో పాల్గొంటారుఅని తెలుసున్నది. [ఎ.ఎన్.ఎస్.]

స్టేట్‌లోని మూడు భాషాప్రాంతాల భవిష్యత్తు

రెఫరెండంద్వారా తేల్చవలెనని స్థానిక ఐ.ఎన్.టి.యు.సి.

హయిద్రాబాద్, జూన్ 21

ఐ.ఎన్.టి.యు.సి. హయిద్రాబాద్ శాఖ కార్యవర్గం నిన్న జరిగిన గాంధీ భవనంలో సమావేశమై రాష్ట్రవిచ్ఛిత్తి తర్వాత మూడు భాషా ప్రాంతాల ఆయా పరిసర భాషారాష్ట్రాలలోచేర్చే విషయమై నేరుగా రెఫరెండం జరిపి ప్రజానిర్ణయాన్ని తేల్చాలని కోరినది.

ప్రస్తుతం తీవ్రంగా చర్చింపబడుతున్న రాష్ట్ర భవిష్యత్తు, రాష్ట్ర విచ్ఛిత్తి తర్వాత మూడు భాషా ప్రాంతాల భవిష్యత్తు విషయమై హయిద్రాబాద్ శాఖ ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం క్షుణ్ణంగా చర్చించినది. ఈవిషయమై ప్రజలలోను వివిధ రాజకీయ పక్షాలలోను భిన్నాభిప్రాయాలు గోచరిస్తున్నవి కావున, ప్రజలే తమతమ ప్రాంతాల భవిష్యత్తు నిర్ణయించడానికి అవ్వలని కార్యవర్గం పేర్కొంటున్నది. [ఎ.ఎన్.ఎస్.]

శ్రీమతి కుట్టి వెల్లోడి రాక

జాతీయ ఋణ ప్రచారానికై రాష్ట్రంలో పర్యటన

హైద్రాబాద్, జూన్ 22

శ్రీమతి కుట్టి వెల్లోడి జూన్ 29 వ తేదీన ఢిల్లీనుండి విమానంలో హైద్రాబాద్ వస్తుంది. ఆమె జాతీయఋణం ప్రచారానికై లీడర్, నాందేడు, పర్భని, జాల్నా, ఔరంగాబాద్‌లలో పర్యటిస్తుంది. ఆరోగ్య మంత్రి నవాబ్ మెహిది నవాజ్‌జంగ్ అతిథిగా ఆమె ఒక వారం రోజులు హైద్రాబాద్‌లో ఉంటుంది.

రా ఫి ల్

ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్‌వర్క్స్

హయిదరాబాదు (రాఫిల్)

హయిదరాబాదు ప్రభుత్వ అధికారయుక్తమైనది. ఒక రేడియాలజీ ఇన్‌స్టిట్యూట్ హయిదరాబాదులో స్థాపించుటకు తోడ్పడండి.

మొదటి బహుమానము	రు. 1,00,000/-	(లక్షరూపాయలు)
రెండవ బహుమానము	50,000/-	(ఏబదివేల రూపాయలు)
మూడవ "	30,000/-	(ముప్పదివేల రూపాయలు)
నాల్గవ "	20,000/-	(ఇరువదివేల రూపాయలు)
రు, 1000-/- లవి యితర 95 బహుమానములు.	95,000/-	(తొంబదిఐదు వేల రూపాయలు.)

ముగింపు తేది 15-10-1954.

డ్రా తేది 14-11-1954.

ఒక టికెట్టు ధర ఐ. జి. రు. 2/- లు మాత్రమే.

టికెటు దొరకుస్థలములు:-

1. ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్‌వర్క్స్ యొక్క అన్ని జిల్లాల బ్రాంచి కార్యాలయములనుండి.
2. హయిదరాబాదు స్టేటుబ్యాంకు అన్ని కార్యాలయములనుండి.
3. గౌరవ రెజిస్ట్రార్ ఇండియన్ కాన్ఫరెన్స్ ఆఫ్ సోషల్‌వర్క్స్. హయిదరాబాదు స్టేటుబ్యాంకు, సులాన్‌బజారు, హయిదరాబాదు.
4. రేడియాలజిస్టు, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హయిదరాబాదు.

మెహిదినవాజ్ జంగ్.

ప్రెసిడెంటు

రాఫిల్ కమిటి.

ఎల్లప్పుడు వెంట నుంచుకొనుడు.

ZANDU

BALSHOOLARK

పిల్లల అన్ని రకముల కడుపు వ్యాధులకు మిక్కిలి శ్రేష్టము.

మెసర్స్: డి. జె. ఫారిఖ్ అండ్ కో.. జుమ్మా మజీద్.

బ్రాంచి: సుల్తాన్‌బజార్, హైద్రాబాదు-(ద:)

సరైన రక్షణ

ధనగలు, డాక్యుమెంట్లు, మరియు యితర విలువైన వస్తువుల సరైన రక్షణకు, మా యొక్క క్రొత్తగా నిర్మింపబడిన

"సేఫ్‌డిపాజిట్ వాల్టు" లో వసతిగలదు.

సరసమైన కిరాయాలలో

జి. రఘునాథ్‌మల్ బ్యాంక్ లిమిటెడ్

అబిడ్ రోడ్, హైద్రాబాద్-ద.

నేటిరాత్రి నేటిరాత్రి

ప్రకాశ్ పిక్చర్స్ వారి కానుక.

"బాలానందం"

(తెలుగు)

బూరెల మూకుడు కొంటె కిష్టయ్య

రాజయోగం.

బడికి పొయ్యే పిల్లలచే నటించబడినది.

మీ కుటుంబములో ప్రతి వ్యక్తి చూడవలసిన చిత్రం.

సాగర్ హైద్రాబాద్

చిత్ర సికింద్రాబాద్

చమ్రియా రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

'శోభ'

తారలు: ఉపాకిరణ్, సునంద, మంజు.

లిబర్టి హైద్రాబాదు.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 Kcll

చమ్రియా రిలీజ్.



వారపేర్పువ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
(కర్నూలు రేట్లు)

హైద్రాబాద్ 22-6-1954

120 శేర్ల పల్లాఒక్కంజికి

నువ్వు	120-0-0 158-0-0
పెసళ్ళు	20-0-0 24-8-0
కొడ్డు బియ్యం	42-0-0 44-8-0
సంబర్లు	45-0-0 48-0-0
గోట్ట బియ్యం	39-8-0 40-0-0
సాంబర్లు	51-0-0 58-8-0
గోధుమలు	49-0-0 56-0-0
కందులు పెద్దవి	22-8-0 23-8-0
కందులు చిన్నవి	19-8-0 20-6-0
సెనగలు	29-0-0 29-4-0
ఉలువలు	21-0-0 22-0-0
పెల్లం	45-0-0 50-0-0
తెల్లబొన్నలు	33-0-0 34-0-0
మిరపకాయలు	270-0-0 310-0-0
ఉల్లిగడ్డ	11-0-0 13-4-0
చింతపండు	100-0-0 135-0-0
కుసుమలు	29-0-0 32-0-0
తెల్లనువ్వులు	80-0-0 100-0-0
ఇలాతిపలుకుచిన్నది	48-8-0

(నంచి 1 కి)

ఆముదాలు	39-4-0
పెద్ద కందిపప్పు	33-0-0 33-8-0
దిన్న కందిపప్పు	29-8-0 30-0-0
పెసరపప్పు	35-0-0 37-0-0
మినుపపప్పు	53-0-0 55-0-0
లంకపిండి	35-0-0 36-0-0

16 శేర్ల మణుము

ధనియాలు	7-0-0 8-8-0
ఆవాలు సన్నవి	8-4-0
,, దొడ్డువి	7-0-0
మెంతులు	8-0-0
జీలకర్ర	4-8-0 5-0-0

40 శేర్ల మణుము

నెయ్యి	120-0-0 130-0-0

ఈ ప్రకారము తమకోజు అయిన ధరలువ్రాయించినాము. గిట్టినవర్తకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

బొంబాయి మార్కెటు

బొంబాయి జూన్ 22

అంగారంకు॥ 1కి	82-10-0
కాండీ కు॥ 100కి	150-2-0
నవరసం	57-0-0

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జూన్ 22

ప్రారంభం	33-89
ముగింపు	33-80

బైనామా హెచ్చరిక

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియచేయునదేమనగా నాంపల్లి స్టేషన్‌రోడ్ బంకటా చంద్ర డాక్టరుగారి బంగళా ఎదురుగా సీతల్ మెన్షన్ సమీపమున ఒక భూభాగము రోడునానుకొని యున్నది. శ్రీ నారాయణ వల్దు లక్ష్మయ్య గన్నప్ప నివాసము కూచే ఫసీ జంగ్ మరియు మెసర్సు రాజేశ్వర్ ట్రేడింగ్ కంపెని నిజాం పాహిరోడు గారల పాత్తుల ఆస్తిని నేను ఖరైదు చేయించుకొనుటకు ఒప్పుకొని 17 వ జూన్ 1954 తేదీన బైనామా ఇవ్వబడినది. కావున ఈ బైనా సందర్భమున ఎవరికైన ఎవ్విధమైన హక్కులేక చట్ట ప్రకారశాస్త్ర ప్రకారమైన ఆక్షేపణ మున్న యెడల ఈక్రింది పతాకలవారి యొద్దకువచ్చి తమఆక్షేపణ మరియు మొత్తము వసీకాల యుక్తం ఒక వారము గడువులోపలవచ్చి తెల్పగలరు లేదేని గడువు దాటినట్టు జాబితా ప్రకారము బైపూర్తి చేయించుకొన బడిన తర్వాత ఎవరి ఆక్షేపణ చెల్లనేరదు.

లేది. 22-6-54

ప్రకటనదారు
మొహమ్మద్-ఏ-కరీం
చావుల్ రోడ్ (బాగేఆం)
ఇంటినెం. బి. 154

లేక

దప్తర్ వాసీ షంస్ అండ్ కం.
లిమిటెడ్. మా జారి ఎదురు
స్టేషన్‌రోడ్ నాంపల్లి.

AA

క్షయ వ్యాధి నివారణ

సోవియట్ దేశంలో కృషిపై
ఎస్. టియునోవ్ వివరణ

జారిస్టు రష్యాలో వేలాది ప్రాణాలను బలిగొన్న మశూచికం, ప్లేగు, కలరావంటి తీవ్రమైన అంటు వ్యాధులు సోవియట్ దేశంలో చాలకాలం క్రితమే మాయమయాయి. ఇతర అంటువ్యాధులను కూడా నివారించడానికి సోవియట్ దేశంలో విజయవంతంగా కృషి జరుగుతూంది. ఉదాహరణకు దేశంలో రక్త విరేచనాలు, డిఫ్తీరియా, స్కార్లెట్ ఫీవర్ కేసులు తగ్గిపోతున్నాయి.

క్షయ అంటువ్యాధి. దీనినిపూర్తిగా రూపుమాపడం యింకా సాధ్యం కాలేదు. కాని సోవియట్ దేశంలో యీ వ్యాధిని నివారించడంలో ఘన విజయాలు సాధింపబడ్డాయి.

జారిస్టు రష్యాలో క్షయరోగులకు మొత్తం 43 డిస్పెన్సరీలు, 307 మంచాలు వుండేవి. ఈ సంస్థలు జనోపకార సంఘాలిచ్చే డబ్బులో పోషింపబడేవి. క్షయవ్యాధివల్ల సంభవించే చావుల సంఖ్య విషయంలో యూరప్‌లో జారిస్టు రష్యా ఒక అగ్రస్థానంలో వుండేది.

సోవియట్ ప్రభుత్వం విప్లవానంతరం దేశంలో క్షయవ్యాధి నివారణకుప్రత్యేకంగా ప్రభుత్వ చర్యలు అమలు జరుపబడ్డాయి. 1921 సరికే క్షయవ్యాధి పీడితులకు దాదాపు 30,000 ఆస్పత్రి వసతులున్నాయి; క్షయవ్యాధిపీడితుల సంఖ్య క్రమంగా తగ్గిపోవడం మొదలైంది. 1948 సం॥ 1952 లో గా ఆయా దేశాలలోనే క్షయవ్యాధివల్ల మరణించవారి సంఖ్య సగానికి పడిపోయింది.

సోవియట్ ప్రభుత్వ స్వభావమే సోవియట్ దేశంలో క్షయవ్యాధినివారణాకృషికి ప్రాతిపదిక. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సులపట్ల, అత్యంతశ్రద్ధాసక్తులు, పెద్ద స్థాయిలో గృహనిర్మాణం, నిరుద్యోగం లేకపోవడం- ఇదంతాకూడా క్షయవ్యాధిని విజయవంతంగా రూపుమాపడానికి ప్రపంచ అంతటిలోకీ అత్యుత్తమ పరిస్థితులను సృష్టిస్తుంది.

క్షయవ్యాధిని రూపుమాపడానికి సోవియట్ దేశంలో డిస్పెన్సరీలు, ఆస్పత్రులు, ఆరోగ్యకుందిరాలవంటిసంస్థలు అనంతంగా నెలకొల్పబడ్డాయి. మాస్కో, లెనిన్‌గ్రాడ్, స్వెర్డ్లోవస్క్, నొవోసిబిర్స్క్, యాల్టా, తాష్కెంట్, దేశంలోని, తదితరఅనేక నగరాలలో క్షయవ్యాధినివారణసంస్థలు నెలకొల్పబడ్డాయి. ఇంతేకాకుండా, నర్జికల్ క్షయకూ, చర్మక్షయకూ ప్రత్యేక సంస్థలున్నాయి.

క్షయవ్యాధికి సంబంధించిన ఇరవై శాస్త్ర విజ్ఞాన పరిశోధనాసంస్థలు, వ్యాధినిరోధానికీ, రోగలక్షణాలను తెలుసుకోడానికీ, క్షయవ్యాధిచికిత్సకు చాలగట్టిపద్ధతులను కనిపెట్టడంలోనూ నూతన చికిత్సాపద్ధతులను కనిపెట్టి, పరీక్షించడంలోనూ, క్షయవ్యాధి నివారణకు ప్రవీణులను తర్ఫీదు చెయ్యడంలోనూ నిత్యం కృషిసాగిస్తున్నాయి.

ప్రభుత్వ బడ్జెట్‌నుండి ప్రతి ఏటా కోట్లకొద్దీరూబుల్స్) క్షయవ్యాధి నివారణకు కర్చుచేయబడుతున్నాయి.

క్షయవ్యాధినిర్మూలనకుసోవియట్ దేశంలో ప్రత్యేక సంస్థలు యీదిగువ విధంగా నిర్మింపబడుతున్నాయి. డిస్పెన్సరీ, ఆస్పత్రి, ఆరోగ్యసదనం (సెనటోరియం), ఫారెస్టు స్కూళ్ళు, శిశుపోషణాలయాలు, సెనటోరియం పద్ధతిలో శిశురక్షణాలయాలు (నర్సరీలు), అశక్తులకు గృహాలు సంస్థలు.

ఒక జిల్లాలోని ప్రజలకు సేవచేసే డిస్పెన్సరీ క్షయవ్యాధిని నివారించడంలో ప్రధానపాత్ర నిర్వహిస్తుంది. అధికసంఖ్యాక జిల్లాలలో యిటువంటి డిస్పెన్సరీలున్నాయి. రోగి, సహాయం కోరుతూ డాక్టరువద్దకు వచ్చేవరకూ డిస్పెన్సరీ వుద్యోగులు వేచివుండరు. క్షయవ్యాధి పీడితులెక్కడున్నారో వారికోసం కనుగొని, వారినితమపర్యవేక్షణ క్రింద తీసుకుని, ఉచితంగా వైద్య సహాయమిస్తారు.

క్షయవ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన చర్యల గురించి డిస్పెన్సరీ ఒక సమగ్రమైన ప్రణాళికను తయారు చేస్తుంది; ప్రారంభదశలో క్షయవ్యాధిని తెలుసుకోడానికి పద్ధతులను అది యితర వైద్య సంస్థలలోని డాక్టర్లకు బోధిస్తుంది; జిల్లాలోగల ఎక్స్‌రేపరీక్షాలన్నిటిని జట్లుజట్లుగా ప్రజలను పరీక్షించడానికి వుపయోగిస్తుంది; యీ వ్యాధి రాకుండా పిల్లలకు టీకాలు వేయిస్తుంది; రోగనిరోధానికి పారిశుద్ధ్యం, క్షయ వ్యాధి సోకినవారి పని పరిస్థితులు వీటివిషయమై అదిఫ్యాక్టరీలు ట్రేడ్‌యూనియన్ సంస్థలతో సంబంధం పెట్టుకుంటుంది. డిస్పెన్సరీ సలహా ననుసరించి యిటువంటి వారిని వెంటనే తేలికైన పనికి బదిలీ చేస్తారు. వారికోసం ప్రత్యేకమైనఆహారం ఏర్పాటు చెయ్యబడుతుంది.

ఈ వ్యాధిని యితరులకు వ్యాపింపజేసే ప్రమాదమున్నవారు తప్పనిసరిగా ఎక్స్‌రేపరీక్ష చేయించుకొనేటట్టు కూడా డిస్పెన్సరీ చూస్తుంది. ఆహారపరిశ్రమలలోని కార్మికులు, బాలసంస్థల వుద్యోగులు, ఉపాధ్యాయులు వైద్య వుద్యోగులు, క్షురకర్మ కార్మికులు, మంగళ్ళు, గోళ్ళు కత్తిరించేవారు వీరందరికీ కూడా యిదివర్తిస్తుంది.

ఇటీవల సోవియట్‌దేశంలో, నన్నటి ఫిల్ములమీద ఎక్స్‌రే చిత్రాలు తీయగల ఫ్లోరోగ్రాఫ్ అనే కొత్త యంత్రాన్ని (ఎక్సరేటస్) రోగనిరోధకపరీక్షలకు చాల విరివిగా వుపయోగిస్తున్నారు. ఈ ఎక్సరేటస్‌తో గంటకు 200 చిత్రాలు తియ్యడం సాధ్యమవుతూంది.

క్షయవ్యాధి వున్నవారి యిళ్ళలోని పరిస్థితులను తనిఖీచెయ్యడం డిస్పెన్సరీ యొక్క యింకొక ముఖ్యమైన బాధ్యత. డిస్పెన్సరీ ప్రతిడాక్టరునూ, నర్సునూ ఏదోవొక శాఖకు నియమిస్తుంది; వీరు ప్రతిరోజూ రోగియొక్క, అతని కుటుంబ సభ్యులందరి యొక్క ఆరోగ్య పరిస్థితిపట్లశ్రద్ధతీసుకునివస్తారు.

రోగిని అతనియింటివద్ద చూడడానికి వచ్చినప్పుడు వారు అతని జీవన పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలిస్తారు; జబ్బు తీవ్రమౌతుందని విమర్శం అనుమానమున్నప్పటికి వారు రోగిని డిస్పెన్సరీకి రమ్మంటారు, లేదా యితర చర్యలు తీసుకొంటారు.

రోగి ఆరోగ్యపరిస్థితినిబట్టి డాక్టరు అతనిని యింటివద్దేవుంచేస్తాడు, లేదా ఆస్పత్రికిగాని ఆరోగ్య సదనానికిగాని పంపిస్తాడు.

క్షయవ్యాధి పీడితులకై క్రిమియా దక్షిణతీరాన్నగల ఆరోగ్య సదనం, బష్కీరియా, కజక్‌స్తాన్, చికలోవెస్కు, క్యుబిషెవు ప్రాంతాలలోని కుమిస్ ఆరోగ్య స్థావరాలు- యిటు సోవియట్ దేశంలో అనంతంగా వున్న ఆరోగ్య స్థావరాలలో ప్రసిద్ధి పొందేయి.

ఆరోగ్యసదనంలో (సెనిటోరియం) రోగులు ఒకప్రత్యేకమైన ఆహార నియమం పాటిస్తారు: వారికి ప్రత్యేకమైన ఆహారం యివ్వబడుతుంది; శరీరం క్షయవ్యాధిని ఎదిర్చి నిలబడడానికి దాన్ని దృఢంగా చెయ్యడానికి చర్యలు తీసుకో బడతాయి. ఆరు బయట ఎక్కువకాలం గడిపే రోగులపట్ల విశ్రాంతి, నడక, ఆటలువారికి మారుస్తూవుండడంపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోబడుతుంది. గడచిన సంవత్సరాలలో, యీ ఆరోగ్య సదనాలలో వ్యాయామం, ఆరుబయట తేలికైన పని, ప్రవేశపెట్టబడ్డాయి.

పిల్లలలో క్షయవ్యాధిని నిర్మూలించడంపట్ల సోవియట్ దేశంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోబడుతూంది. క్షయవ్యాధితో బాధపడుతూన్న వారికోసం డిస్పెన్సరీలలో ప్రత్యేకంగా పిల్లలశాఖలున్నాయి. ఇంతేకాకుండా, వ్యాధిగ్రస్తులయిన పిల్లల కోసం అనేకఆరోగ్య సదనాలు, ఆస్పత్రులు, ఆటస్థలాలు, శిశుపోషణాలయాలు, నర్సరీలు ఆరోగ్యసదన పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. దేశములో విస్తృతస్థాయి రోగనిరోధక కృషి జరుగుతూంది. ప్రతి ఏటా, క్షయవ్యాధి రాకుండా దాదాపు 40 లక్షలమంది పిల్లలకు టీకాలు వెయ్యబడుతున్నాయి.

క్షయవ్యాధి చికిత్సకు వివిధరకాల మంచి మందులుకూడా విరివిగా వుపయోగింపబడుతున్నాయి. ఉదాహరణకు, యిప్పుడు లారింక్స్ (కంఠంలోని భాగం) క్షయ రెండు మూడు వారాలలో కుదిరిపోతూంది. మెనిన్జైటిస్ తయ కుదరడం అసాధ్యమని ఐటీవలివరకూ భావింపబడేది. అలాంటి దినాడు కుదిరిపోతోంది.

శస్త్రచికిత్సా పద్ధతులు కూడా విరివిగా వుపయోగింపబడుతున్నాయి

ఆరోగ్యమంత్రి వర్గశాఖ, అఖిల యూనియన్ క్షయరోగవైద్యులశాస్త్ర విజ్ఞాన సంఘం బోర్డు- యిని యేర్పాటుచేసిన క్షయవ్యాధిని గూర్చిన అఖిల యూనియన్ సభ మాస్కోలో యీ సంవత్సరారంభములో జరిగింది. అయిదురోజులపాటు జరిగిన యీ సభలో, నూరుమందికి పైగా నిపుణులు, శాస్త్రజ్ఞులు క్షయవ్యాధి నివారణా సంస్థల పనినిగూర్చినఅనుభవాన్ని ఇచ్చిపుచ్చుచున్నారు. సోవియట్ ప్రజలలోక్షయ వ్యాధిని నిర్మూలించడానికి వింతాతీసుకోవలసిన చర్యలను యీ సభ నిర్ణయించింది.

అన్నిదేశాల చరిత్రలో మొట్టమొదటిసారిగా దేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించే, కర్తవ్యం సోవియట్ శాస్త్రజ్ఞులకు విధింపబడింది. ఆరోగ్య సౌకర్యాలకూ, ఉచిత వైద్య సహాయానికీ అత్యధికంగా డబ్బు కేటాయిస్తూన్న ప్రభుత్వం యొక్క సహాయంతో యీ పవిత్ర కర్తవ్యం నెరవేర్చబడుతుంది.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS LTD., AT GOLKONDA PRESS, HYDERABAD.

మరాట్వాడా విద్యామహాసభ

జాల్నా, జూన్ 22

మరాట్వాడా విద్యామహాసభ 6వ వార్షిక సమావేశం శ్రీ వెంకటరావు జాధవ్ యం.ఎ., యల్.యల్.బి అడ్వొకేటు అధ్యక్షతన ఇటీవలజాల్నాలో జరిగింది. మహాసభ సమావేశంలో ప్రజలు బహుళసంఖ్యలో పాల్గొన్నారు. మరాట్వాడాలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయినారు.

మహాసభకు విచ్చేసిన ప్రజలనుద్దేశించి గ్రామ పునర్నిర్మాణశాఖ ఉపమంత్రి ఇట్లుపన్యసించారు. ఈ మహాసభ కార్యకలాపాలలో నాకు సన్నిహిత సంబంధం గలదని తెలుపుటకు నేనెంతో సంతోషిస్తున్నాను. ఈమహాసభ సాధించినవిజయాలు మరాట్వాడా ప్రజలకు తెలియనివికావు. యీ సంస్థ కార్యకలాపాలు మరాటాడ్వాప్రాంతమ యావత్తులోను యెంత వ్యాప్తి జెందినవీ అంటే అనేకప్రముఖ స్థలాలలో విద్యార్థివసతి గృహాలు, పాఠశాలలు మహాసభ సభ్యులచేతనే నిర్వహింపబడుతూఉన్నవి. పోలీసు చర్యానంతరం కార్యక్రమాలు కొంతెందుదగించినవి. సంస్థనుతిరిగి కార్యరంగములోనికి తీసుకరావడానికి కేంద్ర సంస్థను బలపరచడంద్వారా కార్యకలాపాలను పునరారంభం చేయవలసి వచ్చింది. సమయానికి అవసరమయిన చర్యలను తీసుకొన్నందుకు మహాసభ వ్యవస్థాపకులను నేను అభినందిస్తున్నాను. కేంద్రసంస్థనియమావళిలోపొందుపరచబడిన కార్యక్రమ విధానాలను నేను మీ జ్ఞప్తికి తెస్తున్నాను. కేవలం రాజకీయ రహితమయిన పునాదులపైనే సంస్థనిర్వహింపబడుతున్నది. దేశ సంక్షేమాన్ని దృష్టియందుంచుకొని నిరక్షరాస్యులైయున్న మరాఠాలను ఇంకా ఇతర వెనుకబడిన తరగతుల వారిని విద్యారంగంలో అభ్యున్నతికి తీసుకరావడం సంస్థలక్ష్యం. సంస్థ ప్రస్తుత నిర్వాహకులు ఈఆశయాలను దృష్టియందుంచుకొని కార్యకలాపాలను ముమ్మరంగా జరుపుతూ ఉన్నారు. సంస్థఆధ్వర్యాన వివిధ రాజకీయపక్షాలకు చెందినవారు విద్యాభివృద్ధికిగానూ ఒకే కార్యరంగములో ఉండి కృషిచేస్తూఉండడంముదావహం. కొండజాతులు, నిమ్నజాతులు, వెనుకబడిన తరగతుల సహాయార్థం హయిదరాబాదు ప్రభుత్వం విశేషమయిన కృషి సలిపింది. వెనుకబడినతరగతుల విద్యార్థులకు ఉచిత విద్యావకాశాలు విద్యావేతనాలు మొదలైనవాటిద్వారా అనేక విధాలాప్రయత్నిస్తూ ఉన్నది హయిద్రాబాదుప్రభుత్వం. కాని ఈ స్వల్పమాత్రపు సహాయంవలన ఆశించినంత అభివృద్ధి సాధ్యం కాదు. యీ వెనుకబడ్డతరగతులకు భారతరాజ్యాంగము కొంతకాలంపాటు భద్రత నిచ్చినది. అందుకు న్యాయబద్ధమయిన కారణాలు లేకపోలేదు. ప్రభుత్వం ఈవట్ల ఇంకాంతైనా కృషిచేయవలసి ఉన్నది. అయితే అందుకు మీఅందరితోడ్పాటు ప్రభుత్వానికి కావలసిఉంది. ప్రజా సహకారం లభిస్తే; నిరక్షరాస్యతా నిర్మూలనం సులభసాధ్యం కాగలదు. ఈవిధంగారాజ్యాంగంలోపొందుపరచబడి ఉన్న ఆశయము నెరవేరగలదు. నిర్వాహకుల కార్యోత్సాహంనిరవధిక కృషి ఫలితంగా మహాసభ దిగ్విజయంగా జరిగినందుకు నేను మీ అందరినీ మళ్ళీ ఒకసారి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

యు. ఎస్. సమాచార గ్రంథాలయం

హయిద్రాబాదు, జూన్ 22

యు. ఎస్. ఇన్ఫర్‌మేషన్ లైబ్రరీలో శాశ్వతోద్యోగి, జూన్ 22 మంగళవారము హయిద్రాబాదులో జరుపనంచిన సినిమాప్రదర్శనము జూలై 1కి మార్చుచేయ బడినందున బొంబాయి. యు. ఎస్. ఐ. ఎస్. లైబ్రేరియన్ మిస్ సారా డిల్లీని హయిద్రాబాదుకు రావలదని ఈ తలవని తలంపుగా చెప్పవలసి వచ్చినందుకు తమ విచారమును వెల్లడించుచున్నారు.

ఎ. ఎస్. ఎస్

కార్పొరేషన్ సొమ్ము కాజేసిన కేసు

నిందితుని విడుదలకు హైకోర్టు తీర్పు

హయిద్రాబాద్, జూన్ 22

హయిద్రాబాదు కమ్యూనియల్ కార్పొరేషన్ మహబూబ్‌నగర్ మాజీ గుమస్తామహ్మద్ అలీ హైదాబాదు పీనల్‌కోడ్ 400, మరియు 353 సెక్షన్ల ప్రకారం దోషియని హయిద్రాబాదు సిటీ చీఫ్ మెజిస్ట్రేట్ చే 4 సంవత్సరములు కఠినశిక్షవిధించబడి యుండెను. సదరువ్యక్తి న్యాయమూర్తులు నయ్యద్ కమర్ హసన్, మహమ్మద్ అబ్దుల్ అన్సారీ అనే యిరువురితో కూడిన హయిద్రాబాదు హైకోర్టు డివిజనల్ బెంచిచే విడుదలచేయబడినాడు.

మహబూబ్‌నగర్‌లోని హయిద్రాబాద్ కమ్యూనియల్ కార్పొరేషన్‌కు చెందిన జీతాలపంపిణీ ఆఫీసర్ వద్ద ఈ నిందితుడు గుమస్తాగా పనిచేయుచుండెను. ప్రాసిక్యూషన్ వారికథనం ప్రకారం, జీతాలబట్వాడా ఉద్యోగి శ్రీ బి. రామరెడ్డిగారు 20-6-1947 న హయిద్రాబాద్ స్టేట్ బ్యాంకు మహబూబ్‌నగర్ బ్రాంచినుండి ఒకఆజ్ఞాత వ్యక్తి 20 వేల రూపాయలు ఫోర్జరీ బిల్లుద్వారా తీసుకొన్నట్లు డి.యస్.పికి తెలిపారు. మహబూబ్‌నగర్ ల్యాండ్ రికార్డు ఆఫీస్ గుమస్తా ఖాజాఅఫ్‌జల్ హుసేన్ యొక్క సాక్ష్యముప్రకారం సలీముద్దీన్ అనే ఒకవ్యక్తిచే యీ సొమ్ము తీసుకోబడిందని రికార్డు పరిశీలన వలన తెల్లమయినది. నిందితుడు తనకు సలీం అనే మరొకపేరు కూడా ఉన్నదని ఆ బ్యాంకికిచెందిన వ్యక్తులు నమ్మేటట్టుగా దగాచేశాడు. నిందితుడయిన మహ్మదలీ అనేవ్యక్తి రెండు రోజుల సెలవుతీసుకొని తదనుసారంగా పరారీ అయ్యాడని కూడా ప్రాసిక్యూషన్ వారిచే చెప్పబడింది.

(ఎ.ఎన్.ఎస్)

ముల్కీ నిబంధన వర్తించబోదు

హయిద్రాబాద్, జూన్ 22

డా॥ ఎర్రామ్ జలీల్, డా॥ మనోహర్ శాంతారాం బాన్‌దేకర్‌లకు ముల్కీనిబంధన వర్తించబోదు. వీరిరువురిపై ముల్కీనిబంధన తొలగించివేసి, రెండవక్లాసు మెడికల్ ఆఫీసర్లుగా నియమించడమైనది. నియామకం ఒక సంవత్సరం కొరకు జరిగింది.

డా॥ మనోహర్, శాంతారాం బాన్‌దేకర్ పైనుండి వయస్సునిర్బంధం కూడా తొలగించివేయబడినది.

ఆర్యప్రతినిధిసభ ప్రవర్తన

నిరసన తెలుపుతూ
శ్రీ రెల్లుమల్ నిరాహార దీక్ష

సికింద్రాబాదు, జూన్ 22

ఆర్యప్రతినిధిసభ తనకుచేసిన అన్యాయానికి నిరసన తెలిపేనిమిత్తం జూన్ 27 వ తేదీనుండి సికింద్రాబాదు ఘోషమండిలోని హుమాయూన్ మంజిల్ కిరాయిదారుడు శ్రీ రెల్లుమల్ ప్రకటించాయి అనునతడు జూన్ 27 వ తేదీ నుండి నిరసనదీక్ష బూనుతున్నాడు.

శంకరదాస్ మెమోరియల్ హైస్కూలు పేరును సభ సికింద్రాబాద్ హైస్కూలుగా మార్చినదని దీనికైవిరాశాలిచ్చిన రాయల్ హోటల్ మున్నగువారి అనుమతి పొందకపడలేదని రెల్లుమల్ ఆరోపిస్తున్నాడు. సభ ఈ పాఠశాలకై కిరాయికితీసుకొన్న భాగానికి కిరాయి ఎలక్ట్రిసిటీ, నీటినదుపాయాలు మున్నగు వాటి చార్జీలు ఇంతవరకుచెల్లించలేదని ఈతడారోపిస్తున్నాడు.

కార్మికులజీవనవ్యయ ప్రమాణం

మేనెలలో కొద్ది హెచ్చుదల

హయిద్రాబాద్, జూన్ 21

గతనెలలో కార్మికుల జీవనవ్యయ ప్రమాణం కొంతపెరిగింది.

అన్ని జిల్లాలలో యీనెలయందు ఇదే పరిస్థితిఉన్నా ఒక్క ఔరంగాబాద్ నిజామాబాద్ జిల్లాలలోమాత్రము ఒక పాయింటు తగ్గినది. హయిదరాబాదు నగరములో కార్మికులజీవన వ్యయప్రమాణం మేనెలలో 166 పాయింట్లనుండి 167 పాయింట్లకుహెచ్చినది. వరంగల్, నాందేడ్, గుల్బర్గా జిల్లాలలో 178 పాయింట్లనుండి 180 పాయింట్లుహెచ్చినవి. నిజామాబాద్ జిల్లాలో యథాతథంగా ఉన్నది.

ఎయిర్ కండిషన్‌గల ప్యారడైస్
సినిమా
వేలం

జిల్లా హైదరాబాద్ కలెక్టర్‌గారి ఆజ్ఞానుసారం తిన్నపు మరిఅంజయ్య అబ్కారిముస్తాజర్ మరియు మామిలాభాగస్థుడగు రాందయాల్ ఘాన్సిరాం అండ్ సన్సు గారల అబ్కారి బకాయా డబ్బువసూలు సందర్భంలో ఒక చక్కని నూతన కట్టడపు సినిమాహాలు హైదరాబాద్ ప్రఖ్యాత సినిమా థియేటర్లలో పరిగణింపబడినది మా ద్వారా 25 జులై 1954 తేది ఆదివారం పగలు 4 గంటలకు అదే స్థలమున పూర్తి సేబారా వేలం వేయబడును. ఇతర వివరములు మా కార్యాలయంనుండి పొందవచ్చును.

ఎక్బాల్ బ్రదర్స్
ఆక్షనర్సు నిజాంపాహిరోడ్.
ఫోన్ నెం. 4810.
Khan & Sons.

WILCO

దినదినాభివృద్ధి చెందుచున్నది.

1953 సం॥ లో కూడ వ్యాపారరంగములో వన్నెకెక్కిన

వెస్టరన్ ఇండియా లైఫ్ కంపెని

వ్యాపార ఫలితము:

పూర్తి నూతనవ్యాపారము.	రు. 2 3/4	కోట్లు.
ప్రస్తుత వ్యాపారమొత్తము.	రు. 19	,,
ప్రీమియముల మొత్తము.	రు. 94	లక్షలు
జీవిత భీమాల మొత్తము.	రు. 6 1/4	కోట్లు
చెల్లించిన క్లెయిముల మొత్తము.	రు. 2 1/4	కోట్లు

1953 లో అంతమగు త్రైవార్షిక లెక్కల ప్రకారము అభివృద్ధిలో నున్నట్లు స్పష్టమయినది.

తగ్గింపు రేట్లలో వెస్టరన్ ఇండియా పాలసీలను స్వీకరించుటకు త్వరపడుడు.

పూర్తి వివరములు మీకు సమీపమున నున్న బ్రాంచి ఆఫీసుల నుండి పొందండి.

హెడ్ ఆఫీసు:-

వెస్టరన్ ఇండియా లైఫ్ ఇన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్

సతారా.

బ్రాంచి ఆఫీసు: సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్, బ్యాంక్‌రోడ్ (హైదరాబాదు.)

ఆర్గనైజర్లు:-

శ్రీ వి.ఎ. కుల్‌కర్ని, వజీరాబాదు, నాందేడ్. A. A.

శ్రీ యస్.యస్. గోవాయ్‌కర్ బి.ఎ. ఉస్మానపుర, ఔరంగాబాదు.

ఇమ్మేహోర్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్సుకోర్టు
జిల్లా మెదకు, H. Q. సంగారెడ్డి.

కేసు నం. 3/2/1954-55 దావా

లీలా అనంతరావు సదాఖత్ నామ విరాసత్
బనామ్
స్టేట్ P. W. D. మెదకుజిల్లా.

బనామ్ ప్రకాశరావు, తండ్రి పేరు వీరాస్వామి, వయస్సు 43 సం॥ర్లు, P. W. D. మెదకులో ఉద్యోగి మొకద్దమ సదరులో నిజ్ లీలా అనంతరావు దరఖాస్తు అతాయత్ సదాఖత్‌నామా పేషెనిని ప్రార్థించింది. అనంతరావు, దప్తర్ మొహర్రీర్, తామేరాత్, జిల్లా మెదకు, 2 వ ఏప్రిల్ 1951 వ దినమున మెదకులో మరణించినాడు. అతను డిపాజిట్ I. G. రూపాయలు 1,725/- దప్తర్ మజుమాన్‌లో జమవున్నవి. పై రూపాయలు తీసుకోవడానికి సదాఖత్ నామ ఇవ్వగలరని ప్రార్థిస్తున్నాను.

ఇందుమూలమున తెలియజేయడమేమనగా పై కేసులో ఎవరికైన సంబంధమున్నయెడల శనివారం, 3 వ జూలై 1954 నాటికి 10 A. M. గంటల వరకు తానైన లేక తన వకీలుతోనైన సంగారెడ్డి కోర్టులో తెలియజేయవలసినది. లేనియెడల చట్టముప్రకారము కారువాయి నడుపబడును.

నేను నా సంతకముతో మరియు అదాలత్ మొహరుతో ప్రకటింపబడినది.

సం. సూపరింటెండెంటు.

నేటిరాత్రి నేటిరాత్రి

'మనోహర'

6 వ వారము రాయల్...క్రిష్ణ హైద్రాబాదు (హిందీ)

3 వ వారము ప్యారడైస్ సికింద్రాబాదు (తెలుగు)

రేపే గొప్ప విడుదల.

జయంత్ దేశాయ్ వారి

"మిస్. మాల"



తారలు: వై. జయంతిమాల, కిషోర్ కుమార్, దీపక్, బిపిన్‌గుప్త, ఆగ, మరియు శ్యామ్‌సన్ మొ॥

ప్రభాత్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్.

ఫిలిమ్ షోరిలీజ్.